18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 09 ఏప్రిల్ 2025 | పేజీలు 13

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

- ఎంపీటీసీలను భయపెట్టారు
- పాపిరెడ్డిపల్లిలో వైయస్ జగన్ ఫైర్
- లింగమయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ, భరోసా



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వైసీపీ శ్రేణులను టిడిపి వైపు మళ్ళించుకోవడానికి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీటీసీ సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం రామగిరి మండలంలోని పాపిరెడ్డి పల్లిలో టిడిపి నాయకుల దాడిలో మృతి చెందిన లింగమయ్య కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో ఆయన పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, తాను అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చాలామంది వైసిపి ప్రధాన నాయకులను అక్రమ కేసులు పెట్టి జైలుకు

మిగతా 2లో

# వేటుకు.. రంగం సిద్ధం

- నేడో రేపో 117పై అధికారుల కొరడా ?
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గని అహుడా అధికారులు
- దశలవారీగా అనధికారిక వెంచర్లపై చర్యలు




**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని అనధికారిక వెంచర్లపై అహుడా అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. దశలవారీగా ప్రాంతాలను ఎంచుకొని ఆ ప్రదేశాలలో ఏర్పాటైన అనధికారిక వెంచర్లలోని రాళ్లను నిర్మాణాలను నిర్దాక్షణంగా తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా అహుడా చైర్మన్ వరుణ్ ఆదేశాల మేరకు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిసింది. అందులో భాగంగానే ఓ వారం రోజుల నుండి అనంతపురం నుండి తాడిపత్రి మార్గమధ్యన ఏర్పాటైన వెంచర్లపై ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు సమాచారం. చర్యల్లో భాగంగానే సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం దెయ్యాల కుంటపల్లి గ్రామ పంచాయతీ లో అనధికారికంగా ఏర్పాటైన సర్వే నంబర్ 117 లోని వెంచర్ పై ఇదివరకే మేజర్ న్యూస్ లో ఫిబ్రవరి 22న 117 లో భో “మాయ అంటూ ఓ కథనాన్ని ప్రచురించాము. ఈ కథనంపై స్పందించిన అహుడా అధికారులు తప్పకుండా చర్యలు ఉంటాయని తెలియజేశారు. అయితే రాజకీయంగా ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా

మిగతా 2లో

# కల్లు కల్తీ మామో.. కాసుల కక్కుర్తి



- చేయూతనందిస్తున్న వైసిపి నేత, ఎక్సైజ్ అధికారులు
- గాలిలో మందుబాబుల ప్రాణాలు
- పోరాట పటిమ కోల్పోతున్న ప్రజా పక్ష కమ్యూనిస్టులు
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు, కరువు అనంతను విస్తరిస్తున్న కల్తీ


**అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్):** ఇందు లేదు అందుకలదు కాదు ఎందెందు వెతికినా అంతటా కల్తీనే. చెప్పుకుంటూ పోతే తాగే నీటి నుండి ఆఖరికి కల్లులోనూ ప్రాణాంతకమైన పదార్థాలను కలిపి ప్రాణాలు తీస్తున్నారని తెలిసింది. ఉమ్మడి కరువు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల కల్లు దుకాణాలు నిర్వహిస్తూ సహజ సిద్ధంగా తయారైన కల్లును అందించాల్సిన నిర్వాహకులు మందు ప్రియులకు కిక్ ఇచ్చేందుకు డైజోఫామ్ తో పాటు మూడు రకాల విష ద్రావణాన్ని కల్లులో కలుపుతూ కాసుల కక్కుర్తి తో ఎందరో ప్రాణాలు తీస్తున్నారని విశ్వసనీయ సమాచారం. అయితే అంతా తెలిసిన ప్రాథమికంగా నిరూపితమైన ఎక్సైజ్ అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం అవగతం కావడం లేదు.

**వైసీపీ నేత అండదండతో...కల్లు కల్తీ మామో..**

అనంత నగర కేంద్రంగా ఓ ప్రముఖ వైసిపి నాయకుడు సహకారంతో యధేచ్ఛగా పలుచోట్ల కల్లును కల్తీగా మార్చేస్తూ ఆ కల్లు మామ అక్రమంగా రూ, లక్షల్లో సొమ్ము

మిగతా 4లో

# అనంత నగరంలో.. లే 'అవుట్'



- 50వ డివిజన్లో ప్లాట్లుగా మారిన 13 సెంట్లు
- ఎటు చూసినా కనుమరుగవుతున్న ప్రభుత్వ స్థలాలు
- జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టాలంటూన్న ప్రజానీకం

అనంతపురం, మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా నగర కేంద్రం పరిధిలో భూమి విలువ చాలా ఖరీదు. ఎంత లేదన్న సెంటు భూమి రమారమి రూ, 30 లక్షల పై మాటే. అంతటి విలువైన భూమి కనిపిస్తే మన కబ్జా రాయుళ్లు కాజేయకుండా వదిలేస్తారా.. స్థానిక అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం, ప్రభుత్వ భూముల పట్ల అంటి ముట్టని వ్యవహారం భూ' కాజేతరాయుళ్లకు కల్పతరువుగా మారిందని తెలుస్తోంది. అనంత నగర పరిధిలో ఇప్పటికే గత మున్సిపల్ కమిషనర్ నీలకంఠారెడ్డి ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులు ఎక్కడికక్కడ తొలగించి ఆ ఇనుప బోర్డులను సైతం రూ, 100ు 200లకు అమ్ముకున్న దాఖలాలు కోకోల్లలే. మరి ముఖ్యంగా అనంతనగర పరిధిలోని ఒకటవ డివిజన్, రెండవ డివిజన్, 40వ డివిజన్, నాయక్ నగర్, ఆదర్శనగర్, లక్ష్మీ నగర్, శారదా నగర్, గుత్తి రోడ్డు మీదుగా వచ్చే పలు కాలనీలు, కలెక్టరేట్ మీదుగా పోయే ప్రధాన రోడ్డు పూలే విగ్రహం పక్కన ఓ 14 సెంట్లు, అనంత నగర బస్టాండ్ ఎదురుగా

మిగతా 2లో

# అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయం

## మంత్రి సత్యకుమార్ ఆకాంక్ష



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య విద్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే మా ధ్యేయమని ఆయన ఆకాంక్షించారు మంగళవారం నాడు జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా తొలుత ఆయన గ్రామానికి పిచ్చయ్యగానే బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనకు బాట పూల పాన్పు బంతిపూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు మేల తాళాలతో టపాసులు పేలుచు ఆనందం వ్యక్తం చేశారు అనంతరం దారిలో రోడ్డు వెడల్పు నిర్వాసిత బాధితులు వీర బొమ్మ నాగరాజయ్య బండారు కృష్ణవేణి అమ్మ తదితరులు ఆయనకు పరిహారం కోసం వినతి సమర్పించారు అదేవిధంగా ఆయన మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మెగా వైద్య శిబిరం ప్రారంభించి అక్కడ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనే

మిగతా 2లో

## సజావుగా సర్వసభ్య సమావేశం



పామిడి. మేజర్ న్యూస్ పట్టణంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఎంపీడీవో తేజస్ఞ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు మురళీ మోహన్ రెడ్డి నేతృత్వమున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాయితీతో మీ ఇంటిపై సోలార్ గ్రూప్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు పై ఆధాపొందండని విద్యుత్ శాఖ మండల అధికారి మధుసూదన్ రావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా దేశమంతటా విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఇంటిపైన సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని,దీనివల్ల ప్రతి ఏడాది కేటగిరి స్థాయిని బట్టి 30,60,78 వేల రూపాయలను లబ్ధి పొందవచ్చు అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, మండల వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి,నామినేటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచండి : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల విద్యాశాఖ అధికారులు, కెజిబివి పాఠశాలలు,మోడల్ స్కూల్ తదితర సిబ్బందితో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గతంలో ఉన్న 117 జీఓ రద్దు తర్వాత వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్న విద్యా క్యాలెండర్ గురించి చర్చించారు.గురుకుల, మోడల్, కెజిబివి పాఠశాలలో వచ్చే అకాడమిక్ సంవత్సరం నుండి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తల్లిదండ్రులను ప్రోత్సహించి, ఎక్కువగా అడ్మిషన్లు జరిగేలా చూడాలని కోరారు. అడ్మిషన్లు జరిగేలోపు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి, ముఖ్యంగా బాత్ రూమ్స్, నీటి ట్యాంకు, పైప్ లైన్ లు, విద్యుత్ పరికరాలు, తదితర అంశాలపై చేపట్టవలసిన మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో నిర్వహిస్తున్న ఒంటిపూట బడులలో విద్యార్థులకు నీటి మరియు ఇతర సౌకర్యాలలో సమస్యలు రాకుండా చూడాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లోని రామిరెడ్డి పల్లి లో వైసీపీ నుంచి 15 కుటుంబాలు వారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామిరెడ్డి పల్లి లో టిడిపి కార్యకర్త అంజి కుమారుడు కేశఖండన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా పలు కుటుంబాలు ఎమ్మెల్యే ,మాజీ మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల తో పేదలకు ఎంతో మేలు జరుగుతోందని వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన శ్రీనివాస్, నరసింహులు లక్ష్మీదేవి ,నాగభూషణం, మహాలక్ష్మి, కవిత, వెంకటరమణమ్మ, బ్రహ్మయ్య, రాములమ్మ, రామచంద్ర , నిడిమామిడి, సురేష్ ,గంగ, సునీల్ తదితరులు పేర్కొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ విభాగంలో ప్రాంగణ నియామకాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన ఇండో ఎంఐఎం లిమిటెడ్ వారు నిర్వహించిన ఈ ప్రాంగణ నియామకాల్లో 35 మంది విద్యార్థులు పాల్గొనగా 18 మంది విద్యార్థులు ముఖాముఖి ఇంటర్వ్యూకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రొడక్ట్ డెవలప్మెంట్ సీనియర్ మేనేజర్ శ్రీనివాసులు, హెచ్ఆర్ కిరణ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ హెచ్ ఆర్ మానస తరుణ్ కుమార్ రెడ్డి లు జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య లను మర్యాదపూర్వకంగా కలిసి ఒకసారి సమస్త సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య దేవన్న, డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్ ప్లేస్మెంట్ ఆచార్య కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి, ప్రాంగణ నియామకాల అధికారి జే శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది

మొదటి పేజీ తరువాయి

పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో 50 పదవులకు ఎన్నికలు జరిగితే, 39 స్థానాలని వైసీపీ కావ్యం చేసుకుందన్నారు. దీంతో ప్రజలు వైసిపి వైపే ఉన్నారని రుజువైందన్నారు. ఎన్నికలు నిర్వహించకుండా ఎంపీటీసీ సభ్యులను పోలీసులు పెనుగొండ స్టేషన్ కి తీసుకెళ్లి ఎమ్మార్వో కు బైండోవర్ చేయడం ఏమిటని జగన్ ధ్వజమెత్తారు. పోలీసులు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కరి సంగతి తేలుస్తామన్నారు.

మరోవైపు పోలీసులు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాపిరెడ్డి పల్లికి చేరుకోనున్నారని సమాచారం అందడంతో 1100 మంది పోలీసులతో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కువ మంది రావడానికి అనుమతి లేదని ఎస్పీ రత్న ముందస్తుగా హెచ్చరించారు. అయినప్పటికీ నాయకులు వాహనాల్లో జనాన్ని తరలించారు. డబ్బులు ఇచ్చి మరీ జనాన్ని తీసుకొచ్చినట్లు సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు వైరల్ కావడం గమనార్హం. ఎలిపాడ్ వద్దకు ప్రజలు వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి బారిగేట్లను తొలగించారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు ప్రమత్తమై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేశారు. అనంతరం జగన్ అక్కడి నుండి వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మొబైల్ కార్పొరేట్ క్యాంపులు ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేస్తున్నట్లు అందులో భాగంగానే ధర్మవరం నియోజకవర్గంలో ముదిగుబ్బ మండలం బత్తలపల్లి మండలం తాడిమరి మండలాల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఈ శిబిరంలో నిపుణులైన నిష్ణాతులైన వైద్యులచే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షలు అత్యంత ఖరీదైనవి అదేవిధంగా అందరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాన్సర్ పరీక్షల గురించి ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు చేర్చుకొని ప్రజల్లోకి వెళ్లి ఎక్కువగా అవగాహన కల్పిస్తే ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర మెంబర్ అంబటి సతీష్ కుమార్ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి ఖగోలు హరీష్ మండల తెదేపా నాయకులు పల్లె పకీర్ రెడ్డి మల్లప్ప గారి కేశవరెడ్డి ముసుగు శ్రీనివాసులు బిల్లే చంద్ర మర్రిమేకలపల్లి నారాయణస్వామి చింతల వన్నూరు రెడ్డి అధికారులు ఆర్డిఓ మహేష్ డిఎంహెచ్వో వైరోజాన్ తాసిల్దార్ భాస్కర్ రెడ్డి ఎంపీడీవో రంగారావుయు ఆర్డి విజయ్ శేఖర్ పాల్గొన్నారు

# అనంతనగరంలో లే "అవుట్"

సెంట్రల్ పార్క్ స్థలాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే.. ఆఖరికి మరువంక, నడిమివంక లకు ఆనుకుని ఉన్న 30 అడుగుల రహదారులను ఆక్రమించి ఎంచక్కా రూ, లక్షల్లో అద్దాన్సులు, రూ వేలల్లో బాడుగలు తీసుకుంటున్నారు.

**మచ్చుకు ఒకటి ఇటీవల జరిగిన ఓ లే"అవుట్ మిగులు హాంఫట్**


అనంతనగరంలోని 50వ డివిజన్, రెడ్డి హాస్టల్ మీదుగా ములకల నిలయం పక్కనే ( డోర్ నెంబర్ 1-4-589/8) అనుకొని 1.30 ఎకరాల్లో చిన్నపాటి వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ ప్రభుత్వం నిబంధన మేరకు 10% ఓపెన్ స్థలం నగరపాలక సంస్థకు సమర్పించాల్సి ఉంది. అయితే ప్రారంభంలో అధికారులు ఆ నిర్మాణాలను అక్కడి ఫ్లాట్ల ఏర్పాటును నిలుపుదల చేయడంతో యాజమాన్యం ఓపెన్ స్థలం ఇవ్వడానికి ఓకే చెప్పినట్టు తెలిసింది. అయితే మళ్లీ అటువైపుకు నగరపాలక అధికారులు వెళ్లకపోవడంతో, కేవలం ఒక్కసారి మాత్రమే ఫిర్యాదు ఇవ్వాలంటే ఇవ్వాలి అన్నట్లుగా స్థానిక కార్పొరేటర్ అప్పటి కమీషనర్ కు ఫిర్యాదు చేసి వదిలేయడంతో ఆ వెంచర్ నిర్వాహకుల ఆగడాలు హద్దులు మీరాయనీ తెలిసింది. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన ఆ 13 సెంట్లు అక్షరాల విలువ రూ, 2.60కోట్ల పై మాటే వాటిలో సైతం ప్రస్తుతం ప్లాట్లు వేసి భవన అనుమతులకు నగరపాలక ప్లానింగ్ విభాగం నుండి అను"మతులు తీసుకుంటున్నారని తెలిసింది. ఇక్కడ మరో విషయం ఏమిటంటే ఇంత బరితెగించిన ఈ నిర్వాహకుల వెంచర్ కు అనధికారిక ( ఇల్లీగల్ ) వాటర్ ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడం ఇక్కడ మరో విశేషము. స్థానిక కార్పొరేటర్ పై నిర్వాహకుల బహిరంగ ఆరోపణలు ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆయనే అక్కడ కార్పొరేటర్, అవసరం అనుకుంటే స్వతంత్రంగా సైతం నిలబడి ఆ ప్రాంతంలో గెలిచే సత్తా ఆయనకు ఉంది. అలాంటి కార్పొరేటర్ పై ఓపెన్ స్థలం అమ్మేసి, అనధికారిక ట్యాప్ కనెక్షన్ తీసుకున్న ఈ అనధికారిక వెంచర్ నిర్వాహకులు చెబుతున్న అవాకులు చవాకులు విన్న ఎవరైనా సరే ఆశ్చర్యాన్ని గురికావాల్సిందే. మొదట్లో రూ.ఐదు లక్షలు ఇచ్చామని, తర్వాత ఆ వెంచర్లు ఐదు సెంట్లు అడిగాడని, మొదటలో అడ్డుపడిన ఏదోలా కార్పొరేటర్ ను ఒప్పించుకున్నామని, ఆయన సహకారంతోనే వెంచర్ లోకి ఇల్లీగల్ గా కొళాయి కనెక్షన్ లు వేయించుకున్నామని చెబుతుండడం విశేషం.

ఇదే విషయంపై స్థానిక కార్పొరేటర్ శేఖర్ బాబును "మేజర్ న్యూస్" వివరణ కోరగా వారు చెబుతుంది అబద్ధమని, తాను సైతం ఆ వెంచర్ లోని 13 సెంట్ల ఓపెన్ స్థలం కాజేతపై అప్పటి కమిషనర్ ఐఏఎస్ మేఘా స్వరూప్ కు ఫిర్యాదు చేశామని చెప్పుకొచ్చారు, మరి ఆ ఫిర్యాదు ఎక్కడుంది, ఎందుకు మళ్ళీ ఆయన ప్రస్తుత కమిషనర్ కు ఫిర్యాదు చేయలేదు అన్నది మాత్రం ఆయన్ను ఇన్నేళ్లు నమ్ముతున్న ఆ డివిజన్ ప్రజలకే ఆ కార్పొరేటర్ సమాధానం చెప్పాల్సి ఉంది. ఏదేమైనా అనంత నగరంలో అంత విలువైన ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్న విషయంపై జిల్లా కలెక్టర్, నగరపాలక కమిషనర్ దృష్టి పెట్టి రక్షించేలా చర్యలు తీసుకోవాలని అనంత ప్రజానీకం కోరుతున్నారు.

# వేటుకు..రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

అహుడా చైర్మన్ వరుణ్ ప్రభుత్వానికి ఆదాయం సమకూరడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు కనిపించింది. నిబంధనలకు విరుద్ధంగా అనంతపురం జిల్లాలో ఎక్కడ అనధికారిక వెంచర్ ఏర్పడిన తనదైన రీతిలో సంబంధిత అధికారులను చర్యలకు ఆదేశాలిస్తూ ఉండడం విశేషం. అందులో భాగంగానే "మేజర్ న్యూస్" లో ప్రచురితమైన 117పై కూడా ఒక రెండు రోజుల లోపల చర్యలు తీసుకుంటున్నామని అహుడా అధికారులు తెలియజేశారు. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే అనంతనగరంలోని ఒక ప్రముఖ మెడికల్ షాప్ యజమానికి సంబంధించినదిగా తెలిసింది. అయితే రాజకీయంగా స్థానిక ప్రజా ప్రతినిధులను అడ్డం పెట్టుకొని ఈ వెంచర్ లోని ప్లాట్లను క్రయవిక్రయాలు జరుగుతున్నారని, అయితే రాజకీయంగా ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా అహుడా అధికారులు చర్యలకు ఉపక్రమిస్తూ ఉండడం విశేషం.


సూర్య
22 Feb 2025 - Page 3
ANANTAPURAMU అనంతపురము ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం శనివారం
117లో భోమాయ!!

## ఆశాలు గర్భిణులు, బాలింతల పట్ల బాధ్యతగా ఉండాలి

**-రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో గర్భిణీలు, బాలింతల పట్ల ఆశాలు బాధ్యతగా ఉండి ఆరోగ్య విషయాలపై వారికి అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మంగళవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ విశ్వనాథరెడ్డి మానసిక వైద్యానికి సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆటిజం ఇంటలెక్చుల్ డి సెబిలిటీ ఈటింగ్ డిసార్డర్స్, డిప్రెషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, సోషల్ వర్కర్ వరలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామిడి చెట్లకు నిప్పు పెట్టిన దుండగులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** పంట చేతికి వచ్చే దశలో మామిడి తోటకు గుర్తు తెలియని దుండగులు సోమవారం రాత్రి నిప్పు పెట్టడంతో సూమారు 40 చేట్లు అగ్నికి అహూతైన సంఘటన బాచుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని కరిడికొండ పంచాయతీలోని బాచుపల్లి గ్రామానికి చెందిన చిక్యాల ముగ్గు జమ్మన్న రైతు తమ నాలుగు ఎకరాల పోలం మామిడి చేట్లను నాటుకున్నాడు. పంట చేతికి వచ్చే దశలో గుర్తు తేలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కొన్ని మామిడి చేట్లతో పాటు విద్యుత్ వైర్లు, డ్రిప్ పైపులు కాలిపోయినాయని దాంతో భారీగా నష్టపోయినట్లు బాదితుడు రైతు వాపోయారు. ఆర్థికంగా దెబ్బతీయాలని గ్రామానికి చెందిన బందువులే నిప్పు పెట్టినట్లు అనుమానంతో పోలీసులకు బాదిత రైతు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయాలని రైతు కొరారు.

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు 10కుటుంబాలు మంగ ళవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలూరులోని గుంతకల్లు నియోజ కవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వగృహంలో బసినేపల్లి గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి పులికొండ, నాగేంద్ర, రామాంజి అద్వర్యంలో వైసీపీ పార్టీ కి చెందిన అసెన్, హూస్సేన్ బాషా, షాకీర్, మహూబుబ్ బాషా, షెక్షావలితో పాటు పది కుటుంబాలు టిడిపిలో చేరారు. వారిని గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ టిడిపి కండువాలు కప్పి సాదరంగా అహ్వానం పలికారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమానికి కృషి చేస్తామని ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శినా నాయకులు ప్రతాప్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయునికి సత్కారం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొత్తపల్లి సురేష్ ను పాఠశాల సిబ్బంది మంగళవారం సత్కరించారు. ఇటీవల కొత్తపల్లి సురేష్ జిల్లా రచయితల సంఘం అనంతపురం అధ్యక్షుడు గా బాధ్యతలు తీసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిట్టి సుధాకర్ మాట్లాడుతూ కవిగా, రచయితగానే కాక తన విద్యార్థులను కూడా కవులుగా ప్రోత్సహించిన సురేష్, మరింత ఉన్నత స్థానానికి చేరాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ రచయితల సంఘం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలను అమలు చేసి అనంత సాహిత్య, సాంస్కృతిక చైతన్యానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీడీ కావలి సిద్దన్న, నాగరాజు, రామాంజినేయులు, రామకృష్ణ, ఖాసీం, శివకుమార్, వాసుదేవ, బోధనేతర సిబ్బంది బాలగంగాధర్ బాబు, వై వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.50లక్షల మంజూరు అభినందనీయం

**-కురుబలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో కురుబల సామాజిక అభివృద్ధిని ఆకాంక్షించి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.50లక్షల నిధులు మంజూరు చేయడం అభినందనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి కురుబలు రుణపడి ఉంటామని తెదేపా నాయకులు జియో శ్రీనివాసులు, చాబాల ఈశ్వరయ్య, బ్యాళ్ళ ఈశ్వరయ్య, చాబాల గోపాల్ తెలిపారు. కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.50లక్షల నిధులు మంజూరుకు కృతజ్ఞతగా మంగళవారం కురుబల ఆధ్వర్యంలో పట్టణంలోని తెదేపా కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెదేపా అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ కురుబ సామాజిక వర్గానికి తాను అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.50లక్షల నిధులు మంజూరు చేయించి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు కురుబ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకున్నారని, సామాజిక అభివృద్ధికి కనీసం పైసా నిధులు మంజూరు చేయలేదని విమ ర్శించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కురుబల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరు కు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో నెరమెట్ల లక్ష్మీనారాయణ, రమేష్, తిమ్మప్ప, గూలపాళ్యం మల్లికార్జున, వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, పులింద్ర, శరత్, చేజాల బీమా, బూదగవి బాలరాజు, కురుబ సంఘం ప్రతినిధులు ఆకుకూర నాగరాజు, కిష్టప్ప, గూలప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాల కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ.25లక్షల నిధులు మంజూరు

**ఆర్థిక మంత్రి కేశవ్ కు జై భీమ్ యువజన సంఘం కృతజ్ఞతలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో మాల కమ్యూనిటీ భవనం అభివృద్ధికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.25లక్షల నిధులు మంజూరు చేయడం హర్షణీయమని జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి అన్నారు. కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి నిధులు మంజూరు ను స్వాగతిస్తూ మంగళవారం జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాల వీధిలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన మాలల సమక్షంలో కేకు పోసి సంబరాలు చేసుకున్నారు. మాలల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక మంత్రి కేశవ్ నిధులు మంజూరు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు కొనియాడారు. నిధులు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రి కేశవ్ కు రుణపడి ఉంటామని, ఆయనకు ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు బెలుగుప్పలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**పాల్గొననున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

**ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ వసంత బాబు**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్పలో 9వ తేదీన బుధవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని ఆర్డీవో సూచించారు. అనంతరం సభ వేదికను తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, దుద్దే కుంట తిమ్మప్పతో కలిసి పరిశీలించారు, ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అందులో ఎండాకాలం కావున ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు.

## గుర్తు తెలియని వ్యక్తులచే తోటకు నిప్పు

**డ్రిప్పు, పరికరాలు దగ్ధం**

**దాదాపు లక్ష రూపాయలు పైగా నష్టం**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి, వసంతమ్మకు చెందిన ఐదు ఎకరాల మొక్కజొన్న పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పంటకు ఉపయోగించే డిప్పు మరియు పరికరాలు మొత్తం కాలిపోయాయని, రైతులకు దాదాపు లక్షపైగా నష్టం వాటిల్లిందని, ఈ పొలమును బ్రాహ్మ ణపల్లికి చెందిన ఓబులేష్ కౌలుకు తీసుకొని పంట పెట్టడం జరిగిం దన్నారు. దీనికి సంబంధించిన అధికారులు నష్టం పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించుకున్నారు.

## మెట్టు గోవిందరెడ్డిని రథోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో ఈ నెల 13వ తారీఖున శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం నిర్వహిస్తున్నామని శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవ కమిటీ సభ్యులు రాయదుర్గం వైఎస్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చిక్కనేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సభ్యులు బద్రీనాథ్, కృష్ణారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మారెన్న, ముక్కన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 10న హెూమియో పితామహుడు డాక్టర్ హనెమాన్ జయంతి వేడుకలు

## - రాష్ట్రీయ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌరీ శంకర్




అనంతపురం మేజర్ న్యూస్ : ఈనెల 10వ తేదీన అనంతపురం సప్తగిరి బల్లా ఫంక్షన్ హాల్లో హెూమియో పితామహుడు డాక్టర్ హనెమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. గౌరీ శంకర్ లు తెలిపారు. రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రపంచ హెూమియోపతి డే ను జరుపుకుంటున్నామని, అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా అత్యంత అద్భుతంగా 270 వ ప్రపంచ హెూమియో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అనంతపురం. సత్య సాయి బాబా జిల్లాలలో ఉండే ఆయుర్వేద, యోగా, నేచరోపతి, యునాని . సిద్ధ, హెూమియో. ప్రభుత్వ, ప్రైవేటు ఆయుష్ వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమానికి రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండారు నాగేశ్వరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అబ్దుల్ కబీర్. రాష్ట్ర మహిళా విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శాంతిప్రియ, అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి కేదార్నాథ్, డాక్టర్ మాలిక్, సత్యసాయి బాబా జిల్లా డాక్టర్ వై అనురాధ, జిల్లా అధ్యక్షులు, డాక్టర్ ఎం. ఇమ్రాన్ ఖాన్ జిల్లా ఉపాధ్యక్షులు, డాక్టర్ కె. తేజేశ్వర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఆయుష్ వైద్యులు, వైద్య విద్యార్థులు గురువారం ఉదయం 10 గంటలకు డాక్టర్ హనెమాన్ జయంతి వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# 27న క్యాన్సర్‌కు ఆయుర్వేద వైద్య చికిత్సపై సదస్సు

## - బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



అనంతపురం మేజర్ న్యూస్ : ఈనెల 27వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రేయాస్ గ్రాండ్ లో క్యాన్సర్ కు ఆయుర్వేద వైద్య చికిత్స అనే అంశంపై మెగా సదస్సు నిర్వహిస్తున్నట్లు సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు, అధ్యక్షులు డాక్టర్ బండారు నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు తెలిపారు. మంగళవారం అనంతపురం రాంనగర్ లో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆయుష్ వైద్య విధానానికి అధిక ప్రాధాన్యతనిస్తూ.. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయుష్ వైద్యుల నియామకాలను ఏపీపీఎస్సీ ద్వారా కాకుండా అల్లోపతి వైద్యుల నియామకం క్రమంలోనే కొనసాగించేలా పరిశీలిస్తున్నామని.. తద్వారా ఖాళీగా ఉన్న నియామకాలను సత్వరమే భర్తీ చేయొచ్చని మంత్రి తనకు ఇచ్చిన వినతి పత్రానికి సమాధానంగా చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శాంతి ప్రియ, రాష్ట్ర నాయకులు డాక్టర్ మాలిక్, అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, కర్ణాటక రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ పి నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని ఐసిడియస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ పక్వాడ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు సీడీపీఓ భారతి తెలియజేశారు. ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజులు పాటు పోషణ పక్వాడ అనే కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ప్రతిరోజు నిర్వహించాలని సీడీపీఓ భారతి తెలియజేశారు.ప్రతిరోజు ఒక అంశం వారీగా 15 రోజులు ఈ కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించాలని తల్లులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అందులో భాగంగా వెయ్యి రోజులు ప్రణాళిక అనగా గర్భవతిగా తొమ్మిది నెలలు మరియు బిడ్డకు మొదటి 2 సంవత్సరాల వరకు తీసుకోవలసిన సంరక్షణ గురించి తెలయజేయాలన్నారు.తల్లికి అవగాహన గర్భవతికి బరువు పెరగడం వారిని పర్యవేక్షించడం వారికి తీసుకోవలసిన ఆహార శుభ్రత, ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రాజామణి ,శాంతమ్మ,లావణ్య,సునాలని, మధుమాలిని, లావణ్య అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూపురంలో చికెన్ నయా దందా!

## - కల్తి చికెన్‌ను ఆఫర్‌లో అమ్మేస్తున్న యజమానులు - అధికారుల పర్యవేక్షణ లోపమా?

**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం లో చికెన్ నయా దందా మొదలైంది.పట్టణంలోని వాల్మీకి సర్కిల్, ఓల్డ్ చెక్ పోస్ట్, సదాశివ నగర్ ప్రాంతాల్లో చికెన్ దుకాణాల పై మంగళవారం మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా విస్తు పోయే వాస్తవాలు బయటపడ్డాయి మంగళవారం శ్రీరామనవమి పాడ్యం కావడంతో చికెన్ షాపుల యజమానులు కేజీ ?180తో బంపర్ ఆఫర్ పేరుతో రెండు కేజీలు చికెన్ కొంటే ఒక కేజీ చికెన్ ఉచితం అంటూ కుళ్ళిన కోడి మాంసం జోరుగా అమ్ముతున్నారు. ఈరోజు చికెన్ పేపర్ రేటు రూ .92 ఉండగా వారి క్లీనింగ్ మెయింటెనెన్స్ అంతా రూ.180 వినియోగదారులకు అందిస్తున్నారు.

అంతేకాకుండా పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లు అలాగే కబాబ్ సెంటర్లకు ఈ చికెన్ ను యదేచ్ఛగా సప్లై చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ తనిఖీల్లో నాసిరకం మైన కుళ్ళిపోయిన కోడి మాంసం వందల కేజీలు మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు.కోళ్ల ఫారం లో కోళ్లకు పెరుగుదలకు ఇంజక్షన్ వేసేటప్పుడు కోడికి ఇన్ఫెక్షన్ కావడంతో ఆ కోడి పూర్తిగా అనారోగ్యం గా నాసిరకంగా తయారై మాంసం చీము పట్టిన కోళ్లను చికెన్ షాపు యజమానులు ఆ కోళ్లను తక్కువ దొరికే కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. మాంసప్రియులు ఇది ఏమాత్రం గమనించకుండా తింటూ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు.దీంతో చికెన్ వ్యాపారుల మాయజాలం అంతులేకుండా పోతుంది.వ్యాపారులు పోటీ పడి ప్రజల ప్రాణాలతో




చెలగాటమాడుతున్నారు. అయితే పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో హిందూపురంలో కల్తీ చికెన్ దందా యజమానులకు వరంగా మారింది.. వినియోగదారులకు శాపంగా మారింది.. వాల్మీకి సర్కిల్ లో చికెన్ షాపులు అధికంగా ఉండటంతో కొత్తగా చికెన్ షాపులో పెట్టి వినియోగదారులను ఆకట్టుకోవడానికి కల్తీ చికెన్ మిక్స్ చేసి ప్రజలను అమాయకు లు చేసి కాసులు దండుతున్న వైనం హిందూపురంలో భారీగా జరుగుతుంది. ఇందులో ముఖ్యంగా ఫేమస్ చికెన్ సెంటర్, సదియా చికెన్ సెంటర్, ఎండి ఫార్మర్ చికెన్ సెంటర్ లాంటి అనేక చికెన్ షాపులలో కోళ్ల ఫారం లో వైరస్ సోకి వివిధ ఇన్ఫెక్షన్లతో చనిపోతున్న కోళ్లను తక్కువ రేట్లతో విక్రయించి ప్రజల ప్రాణాల తో చెలగాటమాడుతున్నట్లు పురం ప్రజలు చర్చించుకుంటున్నారు. దుకాణదారులకు నాసిరకం కోళ్లను ఎవరు సప్లై చేస్తున్నారని అధికారులు ప్రశ్నించగా, మాకు మాత్రమే కాదు మొత్తం హిందూపురానికి కోళ్లను సప్లై చేస్తున్న పూలకుంట కోళ్ల ఫారం ఫారం యజమాని రామ్మూర్తి అని వారు తెలియజేశారు. అయితే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులను, సరఫరా చేస్తున్న రామ్మూర్తి పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనా హిందూపురం వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్న చికెన్ షాప్ ల్లో నాణ్యమైన చికెన్ ప్రజలకు అందించే విధంగా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా లేదా వారితో ఏదైనా సత్సంబంధాలు పెట్టుకుని ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తారా అని పురం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కల్లు కల్తీ మామో.. కాసుల కక్కుర్తి!!

మొదటి పేజీ తరువాయి

చేసుకుని అందులో పలువురికి పంపకాలు జరుగుతున్నారని తెలిసింది. ఇదే విషయం పైనే మేజర్ న్యూస్ వరుసగా పలు కథనాలను కూడా విశ్వసనీయ వర్గాలు అందించిన ఆధారాలతో ప్రచురించడం జరిగింది.

### వాటిని ఒకసారి పరిశీలిస్తే..

మార్చి 28,29, 2025 "ఈ పేపర్ సూర్య" పరిశీలిస్తే అందులో మొత్తం ఆధారాలతో కూడిన కథనాలు కనిపిస్తాయి. అనంత నగర కేంద్రంగా పలు కల్లు దుకాణాలకు ఆ కల్తీ మామే యాజమాని, ఆయన నిర్వహించే దుకాణాలు అడ్రస్సులు కూడా ఆపై కథనాలలో పొందుపరిచాము. అయితే ఉన్నతంగా ఉన్నత అధికారులు విజిలెన్స్ అధికారులు చర్యలకు వెళుతున్న ప్రతిసారి ప్రతిపక్ష పార్టీలోని ఓ వైసిపి నాయకుడు వారిని లోలోన మరో రకంగా లాబీయింగ్ చేస్తూ అడ్డుకుంటున్నారని తెలిసింది. అయితే ఎవరా వైసిపి నాయకుడు అన్నది చర్యలకు వెనకడుగు వేస్తున్న ఆ అధికారులే ప్రజలకు చెప్పాల్సి ఉంది.

పోరాట పటిమ కోల్పోతున్న ప్రతిపక్ష, వామపక్ష నాయకులు కళ్ళ ముందు పలుచోట్ల కల్తీ జరుగుతున్నా , ఏకంగా ప్రజల ప్రాణాలే పోతున్న ప్రజల పక్షాన పోరాడి తప్పు లను, జరుగుతున్న


సూర్య
29 Mar 2025 - Page 4

కల్లులో కా చేస్తున్నారు..!!

మొదటి పేజీ తరువాయి

ప్రజల ప్రాణాలతో చెలగాటం.. చేష్టలుడికి చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు.. నామమాత్రపు దాడులకే పరిమితమా..?


సూర్య
28 Mar 2025 - Page 1



తప్పిదాలను అక్రమాలను అడ్డుకోవాల్సిన వామపక్ష నాయకులు అన్నీ తెలిసి మౌనంగా ఉండడం వెనుక పలు బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉదాహరణకు అనంత నగరంలో పలుచోట్ల కల్తీ కల్లు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇదే కాక ప్రభుత్వం నుండి అనుమతులు ఒకలా వైన్ షాపులకు తీసుకొని ఎలాంటి అనుమతులు లేని పర్మిట్ రూములతో ఎక్కడికక్కడే మందు బాబులను టేబుల్ వేసి మరి సెట్టింగ్ లు వేయిస్తున్న అన్ని తెలిసిన అటువైపు చూసి చూడనట్లు ఉండడం పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కమ్యూనిస్టు నేతల దృష్టికి ఏ పాటి ప్రజా సమస్య వచ్చినా అండగా ఉద్యమాలు చేసేవారు, ఇదే కాదు పత్రికల్లో ఏదైనా ప్రజా సమస్యలకు సంబంధించి కథనాలు వచ్చిన పోరాడేవారు అయితే ఆ ఆనవాయితీకి ఎప్పుడో చరమ గీతం పాడి వారి కోసమే అన్నట్లుగా కొన్ని కార్యక్రమాలు చేస్తూ మమ అనిపించుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి ఈ విషయంపై వామపక్ష నాయకులు, ప్రతిపక్ష నాయకులు ఏ విధంగా స్పందిస్తారో, జిల్లా ఉన్నతాధికారులు అవినీతి ఆరోపణలు వీడేలా కల్తీపై ఏవిధంగా చర్యలకు ఉపక్రమిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## శ్రీరామ బైక్ ర్యాలీ గ్రాండ్ సక్సెస్

### - సహకరించిన పోలీసులకు కృతజ్ఞతలు...
### - జిల్లా ఎస్పీ జగదీష్ కు ధన్యవాదాలు తెలిపిన కమిటీ కన్వీనర్ శబరి వరప్రసాద్, భవాని రవికుమార్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని హిందువుల ఐక్యతను చాటుతూ నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ గ్రాండ్ సక్సెస్ కావడంతో శ్రీరామ ఉత్సవ కమిటీ కన్వీనర్ శబరి వరప్రసాద్, సభ్యులు భవాని రవికుమార్ లు పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం పట్టణంలోని టూ టౌన్ 3 టౌన్ ఫోర్త్ టౌన్ సిఐ లను స్వయంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీష్ ను కలిసి పోలీసులు అందించిన సహకారంతో శ్రీరామ బైక్ ర్యాలీ గ్రాండ్ సక్సెస్ అయిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిషోర్, గల్లా హర్ష, కిషోర్, విశ్వనాథ్, అజేష్, సూర్య ప్రకాష్, అశోక్, రమణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో రెచ్చిపోతున్న ఆకతాయిలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తిలో పట్టణంలోని ఆకతాయిలు రెచ్చిపోయారు. సోమవారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఎస్బీఐ రోడ్డులో మద్యం మత్తులో రోడ్డుపక్కన నిలిపి ఉంచిన కార్లను ధ్వంసం చేసారు. దీంతో కార్ల యజమానులు నష్టపోవడం జరిగింది. ఒక ఇన్నోవాతో పాటు మరో కారు యొక్క అద్దాలు, సైడ్ మిర్రర్లు పగలగొట్టి టైర్లను పంక్చర్లు చేయడం జరిగిందని బాధిత కార్ల యజమానులు తెలిపారు. లక్షల రూపాయలు పెట్టి వాహనాలు కొనుగోలు చేస్తే ఆకతాయిలు ఇలా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టపర్తికి ఎంతోమంది పర్యాటకులు కార్లలో వస్తుంటారు, పోతుంటారు. ఈ ఆకతాయిలు వాళ్ల కార్లను కూడా ఇలాగే ధ్వంసం చేస్తే చెడ్డ పేరు వచ్చే పరిస్థితి లేకపోలేదు. కాబట్టి పుట్టపర్తి పట్టణంలో పోలీసులు నిఘా పెంచాలని బాధిత కారు యజమానులు కోరుతున్నారు. తమకు నష్టపరిచిన ఆకతాయిలను పట్టుకొని వారిపై చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## నీలకంఠాపురంలో ఘనంగా జ్యోతుల, ఉట్ల పరుష ఉత్సవాలు



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో ప్రసిద్ధి చెందిన నీలకంటేశ్వర స్వామి దేవస్థానం వద్ద శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని మంగళ వారం గంగుల వాయి పాల్యం, గోవిందాపురం గ్రామపంచాయతీ ప్రజలు, మహిళలలు పెద్ద ఎత్తున జ్యోతులను ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం దేవస్థానానికి చుట్టూ జ్యోతులను మహిళలు భక్తిశ్రద్ధలతో తిప్పుతూ,స్వామి వారిపై తమకు ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్లమాను పరుష ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. .ఈ కార్యక్రమంలో రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తాదులు, మహిళ లు పాల్గొన్నారు...

## నూతన రథం నిర్మాణానికి రూ.1,40,348/ విరాళం

కూడేరు మేజర్ న్యూస్ : స్థానిక జోడులింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం వద్ద గ్రామపెద్దల సారధ్యంలో నూతన రథం నిర్మాణానికి ఆరు నెలల నుంచి విశ్రాంతి లేకుండా కష్టపడుతున్నారు. ఇప్పటికే అనేక మంది శివ భక్తులు దాతలుగా మారి విరాళాలు అందించిన ఘనత శ్రీ సంగమేశ్వరస్వామి కి చెందుతుందని మండల ప్రజలు భావిస్తున్నారు. ఈ రోజు మంగళవారం సుమారు రూ.1,40,348/- లు భక్తులు విరాళాలుగా ఇచ్చారు. గ్రామ పెద్దలులో ఒకరైన కరణం నాగరాజు అందించిన ఆ వివరాలు ఇలా ఉన్నాయి. 1. బాట మంగమ్మ భర్త బాట సంగన్న కూడేరు గ్రామం వారు రూ.50,116/- లు, విరాళంగా ఇచ్చారు. 2. కుమ్మర సావిత్రమ్మ భర్త కుమ్మర ఉచ్చురప్ప కూడేరు గ్రామం వారు రూ. 30,116/- లు విరాళం ఇచ్చారు. 3. ఊరు పశువుల వేణమ్మ భర్త ఊరు పశువుల నరసింహులు అనే కూడేరు వారు రూ.25000/- ఇచ్చారు. 4.మంగమ్మ గారి రత్నమ్మ భర్త ఎం. కిష్టప్ప అను కూడేరు వారు రూ.25000/- లు, 5.ఈ మధ్యకాలంలో డాక్టరేట్ పొందిన ముద్దలాపురం ఓ.పెద్దన్న రూ.10,116/- లు విరాళముగా ఇచ్చారని, పూల మండి పెరుగు రామాంజనమ్మ భర్త రూ.28,116/- లు విరాళం ఇచ్చారని గ్రామ పెద్ద కరణం నాగరాజు తెలియజేశారు. నూతన రథం పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి పోయిందని గ్రామ పెద్దలు వివరించారు.



## రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి పోటీలో పొన్నతోట వనజాక్షి!



**నార్పల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పోటీలో నార్పలకు చెందిన పొన్నతోట వనజాక్షి ఉన్నారు. దీంతో పాటు ఏపీ టూరిజం చైర్మన్ , మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్ ఫర్సన్ పదవి పోటీలో ఉన్నట్లు సమాచారం.ఈమె నార్పల మాజీ వీఆర్వో కరణం కీ"శే పొన్నతోట సుబ్బారావు కుటుంబానికి చెందినవారు.2000 సంవత్సరం నుండి టిడిపి పార్టీ కార్యకర్తగా పనిచేశారు.2000 నుండి 2016 వరకు డ్వాక్రా సంఘం అధ్యక్షురాలుగా పనిచేశారు.2016 వరకు అనంతపురం జిల్లా ప్రశాంతి జిల్లా సమైక్య సెక్రటరీగా పని చేశారు. 2019లో శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సంఘం కోఆర్డినేటర్ గా పనిచేశారు.2019 సంవత్సరంలో శింగనమల శాసనసభ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ,అనంతపురం పార్లమెంటు అభ్యర్థి జెసి పవన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కష్టపడి పని చేశారు. 2024 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలలో శింగనమల శాసనసభ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ,అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గెలుపు కోసం చురుకుగా పనిచేశారు. ౦.పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు పార్టీ అధినేతకు విదేయతగా నిలిచి పార్టీకి అహర్నిశలు కష్టపడి పనిచేసిన సందర్భంగా ప్రస్తుత నామినేటెడ్ పదవుల పోటీలో పొన్నతోట వనజాక్షి ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు తన అభ్యర్థిత్వం పరిగణనలోకి తీసుకొని పొన్న తోట వనజాక్షి అభ్యర్థిత్వాన్ని ఆమె చేసిన సేవలను గుర్తించి పార్టీ అధినాయకత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## సిక్స్ వే రహదారితో ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా.?

### - అమలు కానీ కలెక్టర్ హామీలు.! ఎమ్మెల్యే మేడమ్ మీరైనా స్పందించండి మేడమ్.!





శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం-అమరావతికి సిక్స్ వే రహదారితో శింగనమల మండలానికి పెను ప్రమాదం పొంచి ఉంది.గతంలో శింగనమల చెరువు ప్రక్కనే పాత రహదారి వెళుతూ శింగనమల దారిని కలుపుకుంటూ పోయేది.అయితే ఇప్పుడు సిక్స్ వే రహదారి అనే నెపంతో కొండను చీల్చి రహదారి ఏర్పాటు చేసి శింగనమల రహదారిని పక్కన పడేశారు.దీంతో శింగనమల రహదారికి కళతప్పినట్లయింది. కనీసం శింగనమల రహదారికి అటువైపు నుంచి ఇటువైపుకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టకుండా హైవే అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శింగనమల నుండి అనంతపురంకు వెళ్లాలన్న, తాడిపత్రి వైపు నుంచి వచ్చి శింగనమలకు వెళ్లాలన్న ప్రధాన రహదారి సిక్స్ వే ని దాటుకొని అటువైపు వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.మరీ ముఖ్యంగా అవరావతి సిక్స్ వే రహదారి నుండి హైదరాబాద్ ,బెంగుళూరు హైవే పైకి షాట్ కట్ లో పోవడానికి శింగనమల నుండి గార్లదిన్నె పోవడానికి కూడా ఈ లింకు రోడ్డునే ప్రధానమైనది. రోడ్డు దాటుకునే సమయంలో వాహనాలు అతివేగం వలన రోజు ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. దీంతో ఇక్కడ ప్రజల ప్రాణాలు పోతున్న అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని పలువురు ప్రయాణికులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అమలు కాని కలెక్టర్ హామీలు....

2025 జనవరి 6వ తారీఖున అనంతపురం జిల్లా కలెక్టర్ శింగనమలలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించినప్పుడు శింగనమల రహదారి నుండి సిక్స్ వే రహదారిలోకి పోవడానికి కనీసం బ్రిడ్జి నిర్మించాలని పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందాయి.అప్పటికి స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రహదారాని స్వయంగా పరిశీలించి సమస్యను తొందరగా పరిష్కరిస్తామని ప్రజలకు హామినిచ్చారు.అయితే మూడు నెలలు గడుస్తున్న అటువంటి చర్యలేమి చేపట్టక పోవడంతో జిల్లా కలెక్టర్ సార్ శింగనమల ప్రజలకు ఇచ్చిన హామీని మరిచిపోయారా అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి శింనమల సిక్స్ వే రహదారికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేదంటే అక్కడ ఎటువంటి సమస్య లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

తమ దృష్టికి సమస్య వచ్చిందని తక్షణమే రహదారి నుండి శింగనమలకు పోవడానికి, రావడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రస్తుతము ప్రమాదాలు జరగకుండా అధికారులు,పోలీస్ శాఖ వారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని,వేగం నియంత్రణకు చర్యలు తీసుకోవాలని రాత్రి సమయంలో ప్రయాణికులకు మరియు ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు రక్షణ చర్యలు తీసుకునేలా పోలీస్ చెక్ పోస్టులాంటి చర్యలు చేపడతామన్నారు 3నెలలు గడుస్తున్న అటువంటి చర్యలు కనిపించలేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. శింగనమల వాసుల కోసం ప్రమాదాలను నివారిస్తూ ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు స్టాఫ్ తో పాటు బస్సు షెల్టర్ కూడా ఏర్పాటు చేయిస్తామని తెలిపారు కనీసం బస్టాండ్ కాదు కదా అసలు బస్సులే నిలపడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బ్రిడ్జి నిర్మించేలా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి మేడమ్

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మేడమ్ మీరైనా స్పందించి సిక్స్ వే పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రతిరోజు కూడా శింగనమల రహదారి నుండి అనంతపురంకు వెళ్లేటప్పుడు సిక్స్ వే రహదారి దాటుకుంటుండగా స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే మేడమ్ మీ కృషి అభినందనీయమే ఎందుకంటే శింగనమల నియోజకవర్గం ప్రధాన రహదారి సమస్య పరిష్కరించాలని ఇప్పటికే సిక్స్ వే అధికారులతో సమావేశం నిర్వహించడంతో పాటు రోడ్లు,భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకపోయారు.దీంతో పాటు అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకపోయారు.అయితే ఆలస్యం అయితే ఎంతో మంది ప్రాణాలు పోయే ప్రమాదం పొంచివుంది. కనీసం మీరైనా వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మిస్తే ప్రమాదాలు తగ్గించవచ్చును.లేకపోతే కనీసం సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ప్రధాన రహదారిలో స్పీడు బ్రేకర్లు అయినా ఏర్పాటు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.గత రెండు రోజుల క్రితం మండల టిడిపి నాయకుడు సోదనపల్లి మాజీ సర్పంచ్ అట్టే రామాంజనేయులు శింగనమల నుండి అనంతపురంకు తన వ్యక్తిగత పనిమీద ద్విచక్ర వాహనంలో వెలుతుంటే అనంతపురం నుండి అతివేగంతో వస్తున్న కారు బైకును ఢీకొడంతో రామాంజనేయులు రోడ్డు ఇవతలి నుండి అటుప్రక్కన రోడ్డుపై ఎగిరి పడడం జరిగింది.అదృష్టవశాత్తు అటువైపున ఎటువంటి వాహనాలు రాకపోవడంతో తీవ్ర గాయాలతో బయటపడడం జరిగింది.పరిస్థితి కొంచెం విషమంగా వుండడంతో బెంగుళూరు నగరంలో వైద్యం చేయించుకుంటున్నారు.ఇలాగే ప్రతిరోజు కూడా పలు వాహనాలు,విద్యార్థుల వాహనాలు,వందలాది వాహనాలు వెలుతుంటాయి.ప్రమాదం జరగక ముందే స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంకులు కీలక పాత్ర పోషించాలి



-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్లు, బీసీ కార్పొరేషన్ లోన్లు తదితర సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఐసి జనరల్ మేనేజర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్ని సామాజిక వర్గాల వ్యక్తులకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో బ్యాంకులు మరింత చురుకైన పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బ్యాంకులు వేగంగా లోన్ ప్రాసెసింగ్ చేయాలి, అవసరమైన మార్గదర్శకాలను లబ్ధిదారులకు అందించాలని, స్వయం ఉపాధికి తోడ్పడే పథకాలను మరింత ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. డిఐసి, బ్యాంకులు మరియు ఇతర శాఖల సమన్వయంతో పథకాల అమలులో వేగం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్, మరియు ధర్మవరం నియోజకవర్గం లోని అన్ని బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 20 మంది లబ్దిదారులకు రూ. 18,81,558/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, అని పేర్కొన్నారు. ఈరోజు ఒక్క ధర్మవరం నియోజకవర్గంలోనే దాదాపు 19 లక్షల రూపాయల మేర సహాయం అందించగలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా మహిళల నిరసన

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయితీలోని తిమ్మాపురం గ్రామంలో ఐద్వా మహిళలు జండాలు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, పేద, మధ్యతరగతి ప్రజలపై మోపుతున్న భారాలను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకులు గౌతమి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చమురు కంపెనీ యజమానుల లాభాలు తప్ప, పేద, మధ్య తరగతి ప్రజల గురించి ఆలోచించడం లేదు. నిత్యం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై ఆర్థిక గుదిబండాన్ని మోపుతున్నది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపును ఏమాత్రం ప్రశ్నించకుండా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై మోపుతున్న అన్ని భారాలకు తల ఊపడమే పనిగా పెట్టుకున్నది. రాష్ట్రంలో ఉచితంగా ఇస్తామన్న గ్యాస్ మీద అందరికీ అందే విధంగా సమీక్ష చేసే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఏ కుటుంబానికి ఉచితంగా గ్యాస్ అందుతున్నదో ఎవరికీ సబ్సిడీ నగదు జమవుతున్నదో అయోమయ పరిస్థితి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అధికారమే పరమావధిగా హామీలు




ఇవ్వడం తప్ప ఎన్నికల తర్వాత పట్టించుకునే పాపాన లేదు. ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజలపై వేస్తున్న ఆర్థిక భారాల మీద రాబోవు కాలంలో ఐద్వా మహిళా సంఘం పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి పోరాటాల ద్వారా ఐక్యంగా అడ్డుకుంటామని ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా స్థానిక మహిళలు అరుణ, అమృత, మంజుల, గాయత్రి, నాగమణి, కాంతమ్మ, ముత్యాలమ్మ , హనుమక్క, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలేవీ?

-లక్ష్మీచెన్నకేశవపురంలో పేరుకుపోయిన చెత్తాచెదారం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని 25వ వార్డు లక్ష్మీచెన్నకేశవపురంలో ఎక్కడ చూసిన చెత్తాచెదారం దర్శనమిస్తోంది. అది జిల్లా కేంద్రానికి నిత్యం వీఐపీలు, జిల్లా అధికారులు అటువైపు చూస్తూనే వెళ్తుంటారు. రోడ్డు పక్కన చెత్త ఉండిఅక్కడినుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వా పోయారు. చెత్తను తరలించేట్రాక్టర్లు పదిరోజులకోకసారి వస్తున్నాయి. ఆలోపు చెత్త పేరుకుపోయి తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోందని స్థానికులు మం డిపడుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు తెలియజేసినపట్టించు కోలేదన్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం పట్టణంలో కొన్ని ప్రధాన వార్డుల్లోపర్యటిస్తూ శుభ్రం చేయిస్తూ ఫోటోలు పోజులు ఇస్తూ వ్యాట్సాప్ లోఅప్ లోడ్ చేస్తుంటారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శివారు ప్రాంతాలపై అసలు దృష్టిసారించరని, చెత్త పేరుకుపోతే రోగాల బారినపడే ప్రమాదం ఉందని," ఇప్పటికైనా మున్సిపల్అధికారులు స్పందించి ప్రతి రోజు చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## శేష వాహనంపై శ్రీవారు

**తాడిమర్రి ,మేజర్ న్యూస్** మండలంలోని శ్రీ లక్ష్మి తారవ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా అందులో భాగంగా మంగళవారం నాడు రాత్రి శేష వాహనంపై శ్రీ లక్ష్మీ తారవ చెన్నకేశవ స్వామి ఊరేగిం కు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక



పలు రకాల సుగంధ భరిత పుష్పాలతోను ప్రత్యేకంగా అలంకరణ చేసి స్వామివారికి వివిధ రకాల ఆభరణాలు ఆకర్షణీయంగా అలంకరణ చేసి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వామివారికి ముత్యాల గొడుగు కింద శేష వాహనంపై స్వామివారిని ఆసీనులు చేశారు ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు పుష్పాలు ఫలాలు సమర్పించి టెంకాయలు కొట్టిచ్చి వార్లలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు మామిళ్ళపల్లి జయరామయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వర్తించారు

## ఉన్నత పాఠశాల కోసం వినతి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కోరేవాండ్లపల్లి పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాలగా ఉన్నతీక రించాలని, ఇందుకు సంబంధించిన అన్ని అర్హతలు పాఠశాల ఆవరణంలో ఉన్నా యని, పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఇందులో భాగంగా వానవోలు క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈశ్వరమ్మ పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలను ఇదే ఆవరణంలో కొనసాగిస్తామని, ఒకటి నుండి ఐదు తరగతుల నిర్వహణ కోసం ఇదే గ్రామం నందు అదనపు భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే నూతన ఉన్నత పాఠశాల ఏర్పాటు కోసం అదనంగా ఒక ఎకరం స్థలం అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని రకాల వసతులు ఉండటం వల్ల మా పాఠశాలను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించాలని తనిఖీ అధికారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సువర్ణాశ్వర్థ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు బాబు రెడ్డి, రామచంద్రప్ప, ఈశ్వరయ్య, అశోక్ రెడ్డి, నాగేంద్ర , ఈశ్వరయ్య, రంగయ్య, లక్ష్మీ నరసప్ప, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కట్టెల ట్రాక్టర్ బోల్తా

**రొద్దం, మేజర్ న్యూస్ :** ఇటుకుల బట్టీలకు కోసం ట్రాక్టర్లలో కట్టెలు ఏపుగా తరలిస్తుండగా స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద ఉన్న మలుపులో ఉదయం 12గంటల సమయంలో కట్టెల ట్రాక్టర్ బోల్తా పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడం ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఒక గంట ఆలస్యంగా ఇలాంటి ఘటన జరిగి ఉంటే ఆ ప్రదేశంలో పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు ఉండేవారని ప్రజలు వాపోతున్నారు. ఇలా ప్రమాదకరంగా వెళ్లే వాహనదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## కుంటిమద్దిలో ఘనంగా పెద్దమ్మ జాతర..

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని ఇంటి మధ్య ప్రాంతంలో ఎస్సీ కాలనీ నందు ఆదిపరాశక్తి పెద్దమ్మ దేవాలయంలో ఆదివారం ఘనంగా జ్యోతులు బాణాలతో పెద్దమ్మ స్వామి దేవర జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామదేవత దేవతలైనటువంటి కొల్లాపూర్ అమ్మ దుర్గమ్మ గొల్లపల్లయ్య తదితర తదితర దేవర్లు గ్రామం నందు ఊరేగించారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఒడి బియ్యం జ్యోతులు బాణాలతో పూజలు నిర్వహించారు ప్రతి సంవత్సరము శ్రీరామనవమి సందర్భంగా ఈ వేడుకలు జరుపుకుంటామని వారు తెలిపారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## వివాహిత ఆత్మహత్య

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పుట్ట గుండ్ల పల్లి గ్రామానికి చెందిన సరస్వతి (30) అను మహిళ తన ఇంటిలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు చెన్నేకొత్తపల్లి గ్రామానికి చెందిన సరస్వతిని గత 15 సంవత్సరాల క్రితం పుట్టగుండ్ల పల్లి గ్రామానికి చెందిన విశ్వనాథ్ తో వివాహమైంది. అయితే భార్య పై భర్త అనుమానంతో తరచూ గొడవ పడుతున్నట్లు ఆమె వేధింపులు తట్టుకోలేక పుట్టింటికి వెళ్లింది. అయితే మళ్ళీ 2 రోజుల క్రితం పుట్టగుండ్ల పల్లికి వచ్చి తను కాపురమున్న ఇంటిలోనే ఆత్మహత్యకు పాల్పడటంతో వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.



# ఉచిత కుట్టు శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్లమాడ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీ బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ ను పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పల్లె సింధూర రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగా లంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజుల పాటు ఉచిత శిక్షణను సద్విని యోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నల్లమాడ టిడిపి కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు. బి కే కేశవ రెడ్డి,సలాం ఖాన్, సుబ్బారెడ్డి, నారాయణ స్వామి, పులగంపల్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి నల్లమాడ సర్పంచ్ భారతి అబ్బాస్ ఖాన్, నితీష్ కుమార్ (సోను) బి రఘు, గంగులప్ప నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఎరికే నర్సింలు పూల రామయ్య మైలే రామచంద్ర, అశ్వక్ ఖాన్, మండల అధికారులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషకాహార ప్రాముఖ్యతపై ప్రత్యేక సమావేశం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల సీడీపీఓ కార్యాలయంలో పోషకాహార ప్రాముఖ్యతలో భాగంగా అంగన్వాడీ సిబ్బం దితో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు సీడీపీఓ ఉమా శంకరమ్మ తెలియజేశారు. శింగనమల మండల కేంద్రంలో అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ సర్కిల్ లో మానవహారం ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలోను ఈ పోషణ పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కౌసల్య, ధనలక్ష్మి, వాణిశ్రీ, నాగమణి ,అన్నపూర్ణ, హేమలత, ఉమాదేవి, జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## నిడి మామిడమ్మ దేవి 38వ వార్షికోత్సవం

### – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును ఆహ్వానించిన గ్రామ ప్రజలు



మడకశిర,, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం వద్ద ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును, రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్ మూర్తిని మంగళవారం జమ్మానిపల్లి గ్రామ ప్రజలు మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం మండల పరిధిలోని గౌడన హల్లి పంచాయితీ, జమ్మానిపల్లి గ్రామం లో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నిడిమామిడమ్మ దేవి 38వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఇదే నెల 11, 12వ తేదీలలో నిర్వహిస్తున్నామని, ఈ శుభ కార్యక్రమానికి హాజరుకావాలని గ్రామ ప్రజలతో కలసి టిఎన్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు ఆహ్వాన పత్రికను వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్లు లక్ష్మీ నారాయణ, మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, లాయర్ గోవిందప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షులు కొంకల్లు క్రిష్ణమూర్తి, జిల్లా టీఎన్ఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులు మురళి బాబు, జమ్మని పల్లి గ్రామస్తులు శివప్ప, రంగప్ప, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి కార్యాలయంలో మంగళవారం బదిలీపై వారి యొక్క మాతృ శాఖ కు వెళ్లిన ఇద్దరు రైతు సేవ కేంద్రం సిబ్బందికి మండల వ్యవసాయ అధికారితో పాటు మండల తహసీల్దార్, ఈవో ఆర్ డి ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇందులో సున్ను భాష ఎదురుదోన నుండి పెనుకొండ టీ ఏ, ఎ డి ఎస్ ఆఫీసు పెను కొండ , స్వర్ణ కుమారి ఎ డి ఎస్ ఆఫీస్ కదిరి కి పదోన్నతి పొందగా బదిలీపై వెళ్లడం జరిగింది. కావున మండల వ్యవసాయ శాఖ కార్యాలయం లో మండల తహసీల్దార్, ఈఓఆర్డీ సమక్షంలో బదిలీ పై వెళ్లిన అధికారులకు సన్మానించిడం జరిగింది.

## ఘనంగా చెన్నమ్మతల్లి తిరునాళ్ల



పెద్దవడుగూరు . మేజర్ న్యూస్ : మండలంలోని రావులుడికి గ్రామంలో సోమవారం చెన్నమ్మతల్లి తిరునాళ్ల ప్రారంభ మైంది. మంగళవారం సాయంత్రం నుంచి చెన్నమ్మ బండి ఐదు జతల ఎద్దులతో దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న జిమ్మీ చెట్టు చుట్టూ తిరిగి అమ్మవారి ఆలయం దగ్గర ఉంచడం ఆనవాయితీ చుట్టుపక్కల గ్రామాల లో ఉండే రైతులు ఐదు రోజులపాటు తమ తమ ఎట్లతో డబ్బులు మేళ తాళాలు తాళాలతో అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేయించి చెన్నమ్మ బండి ఎడ్లతో లాగించడం ఆనవాయిది ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు పూజారులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం త్రాగునీటి సౌకర్యం భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశామని గ్రామ పెద్దలు తెలియజేశారు. అలాగే చెన్నమ్మ తల్లి అమ్మవారి కథ పారాయణం జరిగింది. పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

## బొలెరో ఢీకొని వీఆర్ఏ మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎములవా రిపల్లి వద్ద మంగళవారం బోలేరో వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంలో వెళ్తున్న నల్లమాడ మండలం రెడ్డిపల్లి వీఆర్ఏ ప్రసాద్ (38) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నల్లమాడ మండలం లోని రెడ్డిపల్లి వీఆర్ఏ గా పని చేస్తున్న ప్రసాద్ నల్లమాడలో నివసిస్తున్నాడు, ఇతని భార్య అనంతపురం జిల్లా కేంద్రంలో నర్సుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు, అనంతపురం వెళ్లిన ప్రసాద్ ఇది నిర్వహణ కోసం ద్విచక్ర వాహ నంలో నల్లమాడకు వెళుతుండగా నల్లమడ వైపు నుండి క్రాస్ వైపు వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో అక్కడి కక్కడే మృతి చెందారన్నారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్నం పోలీస్ స్టేషన్ రైటర్ సుధాకర్ తెలిపారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : క్షయ వ్యాధిగ్రస్తులు వారితోపాటు సన్నితంగా ఉండే వ్యక్తులకు క్షయ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు సూచించారు. క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి టీ బీ పరీక్షలు మంగళవారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి క్షయ నివారణ వైద్యాధికారి డాక్టర్ గాయత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి వైద్యాధికార్లు డాక్టర్ జోత్స్న డాక్టర్ మునిచంద్రిక అద్వర్యములో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారములకు మించి దగ్గు, ఉన్న, బరువు తగ్గడము,రాత్రిళ్ళు జ్వరము రావడము మొదలగు లక్షణములు కలిగినవారు వెంటనే పరీక్షలు చేయించుకొనవలెనని తెలియజేశారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారితో సన్నిహితంగా ఉన్న వారికి తుబెళ్ళల్పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి మందులు అందించి క్షయ వ్యాధి వ్యాప్తి కాకుండా ముందు జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, లలిత కుమారి, స్టాఫ్ నర్స్ పద్మావతి ల్యాబ్ టెక్నీషియన్ సునీత ,డిటిసి సూపర్వైజర్ అబీద్ బాషా రాజేశ్వరి ఏఎన్ఎం పరిమళా పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ పర్యటనలో నిష్పక్షపాతంగా పోలీసుల విధులు : ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో సంయమనంతో వ్యవహరించిన పోలీసులు నిష్పక్షపాతంగా సమర్థవంతంగా పోలీసులు విధులు నిర్వహించారని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. పోలీసులపై నిందలు వేసినా, పారదర్శకంగా విధులు చేపట్టారు నిష్పక్షపాతంగా విధులు చేపట్టి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనలో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా సమర్థవంతంగా పని చేశారు. పాపిరెడ్డి పల్లి చిన్న గ్రామం కావడం వల్ల ఆ గ్రామ ప్రజలకు గానీ పరిసర గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా సహకరించాలని సూచించాం. అదే విదంగా జిల్లా వై యస్ ఆర్ సి పి నాయకులకు ముందస్తుగా పోలీసు అధికారుల ద్వారా ఇక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని కోరడం జరిగింది. అయినప్పటికీ కూడా నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియా ద్వారా ప్రజలను సమీకరించారు. పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించి పూర్తీ స్థాయి భద్రత కల్పించినప్పటికీ ఆర్గనైజర్ లు నిబంధనలుపాటించకుండా ప్రజలను తీసుకొని వచ్చి పోలీస్ లను ఇబ్బందికి గురిచేసినా సంయమనం పాటించి ఎలాంటి సంఘటన జరగకుండా చూసుకొనారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో ముందుగానే నాయకులు కార్యకర్త లను పెద్ద ఎత్తున తరలించవద్దని, గ్రామానికి తగ్గట్టుగా రావాలని నాయకులకు సూచనలు చేశాం. కార్యకర్తలను తరలించినప్పటికీ ఎక్కడ కూడా ఎవరికి పోలీసులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించారు.ఈ ప్రోగ్రాం కు సుమారు 1100 ల పోలీస్ లతో బందోబస్తు ఏర్పాటు చేసి, హెలిప్యాడ్ వద్ద డీఎస్పీ ఆధ్వర్యంలో 250 మంది సిబ్బందిని నియమించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకుం టూ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు.వైసిపి వారే హెలిప్యాడ్ ఏర్పాటు చేసుకున్నారు. సాంకేతిక లోపం చూపించి కావాలనే రోడ్డు మార్గాన వెళ్లారు. ఇది ముందుగానే ప్లాన్ చేసినట్లు సమాచారం ఉంది అని చెప్తూ, విశ్వేశ్వర్ రెడ్డి యొక్క అనుచరుడు తనని మాజీ ముఖ్యమంత్రి బాధితుడి ఇంటికి వెళ్ళగానే, మనం హెలిపాడ్ వద్దకు పోదాం అని అడిగినపుడు విశ్వేశ్వర్ రెడ్డి నవ్వుకుంటూ “నీకు తెలియదా? ఆయన రోడ్డు మార్గంలో వెళ్తారు” అని చెప్పినట్లు మాకు సమాచారం ఉంది. ప్రజాసమీకరణలో భాగంగా స్థానిక నాయకులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు ప్రజలను రెచ్చగొట్టే విధంగా బస్ లారీ లేకపోతే పోలీసు వారు ఆపితే ఆగకుండా నడిచి అయినా రావాలని పిలుపు నివ్వడం కూడా పై ఘటనకు ప్రధాన కారణం ఈ పర్యటనలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం..ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ పోలీసులపై నిందలు వేయడం సమంజసం కాదని ఎస్పీ తెలియజేశారు.

## సర్వేలపై సమీక్ష సమావేశం



కదిరి రూరల్, మేజర్ న్యూస్:తెలుగు ఎంపీడీవో కార్యాలయం నందు మంగళవారం మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు పి జి ఆర్ ఎస్ వర్క్ ఫ్రొం హెూమ్, చిల్డ్రన్ విత్ అవుట్ ఆధార్ సర్వేలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పిజీ ఆర్ఎస్ సర్వేలు రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని సచివాలయం వెనుకబడి ఉన్నాయని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా సర్వే ను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, తాసిల్దార్ మురళీ కృష్ణ, హౌసింగ్ ఎఇ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలి

## – ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలకు పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో నల్ల మాడ ,ఒడి చెరువు, అమడగూరు మండల కేంద్రాల్లో ఏపీ బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.



మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం ,రాష్ట్రం పురోగాభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ఆనాటి ముఖ్య మంత్రి గా అన్న నందమూరి తారక రామారావు హయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు,అడ బిడ్డకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పయనిస్తున్నా రని పేర్కొన్నారు. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ మహిళలు సొంత కాళ్లపై నిలబడడానికి ఇలాంటి ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజుల పాటు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కన్వీనర్ జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, ఎంపీటీసీ శ్రీనివాసులు సర్పంచ్ శంకర్ రెడ్డి , నిజాం ,ఓబుల్ రెడ్డి , పీట్ల సుధాకర్ ,లక్ష్మీనారాయణ రెడ్డి, జౌళి బాబా , కంచి సురేష్, ఘంటా శ్రీనివాస్ , సుధాకర్ రెడ్డి,అంజినప్ప ,బోయపల్లి శివారెడ్డి ,సుధాకర్ పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ వార్షిక క్రీడా కళాశాల దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూఏ అనుబంధ తైల సాంకేతిక, ఔషధ పరిశోధనా సంస్థ వారు సంస్థ సంచాలకులు ఆచార్య జీవీ సుబ్బారెడ్డి, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య ఏ. స్వరూప రాణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ గోపీనాథ్ వారి ఆధ్వర్యంలో సంస్థ వార్షిక క్రీడా కళాశాల దినోత్సవాన్ని మంగళవారం నాడు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన రావు విచ్చేసి, కార్యక్రమ ప్రారంభ శుభసూచికంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఏంటి ఏ ఓటీపిఆర్ఐ లో చదవడం విద్యార్థులకు ఎంతో అదృష్టమని ఈ సంస్థ జాతీయ స్థాయిలో అత్యంత పేరెన్నిక గన్నదని, హ్యాపి లు కూడా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తాద్వారా ఓటిపిఆర్ఐ సంస్థకు పేరు ప్రఖ్యాతులు, అనితరమైన కీర్తిని తీసుకురావాలని కోరారు. సమాజంలో ఫార్మసీ విద్యకు ఉన్న అత్యున్నతమైన ప్రాధాన్యతను ద్వారా సమాజం యొక్క ఆరోగ్యాభివృద్ధిలో ఈ కోర్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఓటిపిఆర్ఐ లో ఫార్మసీ విద్యను ప్రవేశ పెట్టడంలో మరియు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు తీసుకు రావడం లో జిఎన్టీయూఏ యూనివర్సిటీ రెక్టార్ గా తన పాత్రను తెలిపారు. ఈసంస్థ అభివృద్ధికి యూనివర్సిటీ అన్ని సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు రావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఓటిపిఆర్ఐ సంచాలకులు ఆచార్య జీవి సుబ్బారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో చక్కని క్రమశిక్షణను అలవర్చుకొని, పాఠ్యాంశాలను విపులంగా అభ్యసించి తమ బంగారు భవిష్యత్తుకు సుస్థిరమైన పునాదులు నిర్మించుకోవాలని తద్వారా తమకు తమ తల్లిదండ్రులకు, కళాశాలకు గౌరవప్రదంగా నిలవాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి. గోపీనాథ్ కళాశాల సాధించిన ప్రతిభను సభాముఖంగా వివరించారు. విద్యార్థుల అభ్యున్నతికి



అవసరమైన అన్ని పాఠ్యాంశా, పాఠ్యాంశేతర కార్యక్రమా లను నిర్దిష్ట ప్రణాళిక ద్వారా అమలుపరిచి వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. తదనంతరం ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య ఏ. స్వరూప రాణి మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా ఫుడ్ టెక్నాలజీ విభాగంలో విద్యార్థులు సాధించిన పురోభివృద్ధిని వివరించారు. కళాశాలలకు, పరిశ్రమలకు అనుసంధానంగా ఉండే విద్యా విధానము అవసరమని తెలిపారు. తదనంతరం యూనివర్సిటీ నిర్వహించే సెమిస్టర్ పరీక్షలలో, వివిధ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో ( జి పాట్ – పీజీ సెట్ ), సాంస్కృతిక, క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపకులపతి సిహెచ్ సుదర్శన రావు, ఇతర గౌరవ అతిథులు పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ ఉపహారం అందించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో ఓటిపిఆర్ఐ డిప్యూటీ రిజిస్టర్ శ్రీ బి దుర్గాప్రసాద్, ఇతర బోధన బోదనేతర, పొరుగు సేవల సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదగవి గ్రామంలో మంగళవారం ఎద్దులతో రాతి దూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ బూదగవి అభయాంజనేయ స్వామి నూతన రథోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు బి గాది లింగ, కె అఖిల్, ఏ లాలు స్వామి, బి. చక్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయాన్నే రాతి దూలం లాగుడు పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. పలు గ్రామాల నుంచి 7జతల ఎద్దులు పోటాపోటీగా పాల్గొన్నాయి. నిర్ణీత సమయంలో 5,218 అడుగులు లాగిన బొమ్మనహల్ మండలం లింగదహాల్ ఎర్రి స్వామి ఎద్దులు ప్రథమ స్థానంలో నిలవగా రూ.20వేల నగదు బహుమతిని యజమానికి గ్రామస్తుల తరఫున అందజేశారు. 4,800 అడుగులు లాగిన విడపనకల్లు మండలం పొలికి పూజారి



బండెప్ప ఎద్దులు ద్వితీయ స్థానంలో నిలవగా రూ.10వేల నగదు బహుమతిని యజమానికి గ్రామస్తుల తరఫున అందజేశారు. 4,200 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలచిన ఉద్దేహాళ్ ఎద్దుల యజమాని బసన్నకు రూ.5వేల నగదు బహుమతిని గ్రామానికి చెందిన బుడ్డప్ప గారి నాగరాజు తన చేతుల మీదుగా అందజేశారు. పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు రాతిదూలం



లాగుడు పోటీలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిత్రగుడి చిరంజీవి, బాలమ్మ గారి ధనుంజయ, రామస్వామి, బి. ఎం వీరేష్, ఎం. విరుపన్న గౌడ్, ఎం. బసవరాజు, బాల దండి అర్జున్, భీమన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



# వైభవంగా శ్రీ చౌడేశ్వరీ జాతర

## – దర్శనం కోసం పోటెత్తిన భక్తజన సందోహం



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామం వద్ద వెలిసిన శ్రీ చౌడేశ్వరీ జాతర సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు వైభవంగా జరిగింది. అమ్మవారి దర్శనం కోసం రాయదుర్గం నలుమూలల నుండి భక్తులు పోటెత్తారు. జాతర సందర్భంగా సోమవారం రాత్రి 9 గంటలకు అమ్మవారికి చొక్కభోజనం సమర్పించినట్లు ఆలయ అర్చకులు రుద్రాచారి తెలిపారు. రాత్రి 10 గంటలకు కుంబాలు నిర్వహించిన అనంతరం మహమంగళహారతి గావించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, మహా మంగళ హారతి గావించిన అనంతరం ప్రారంభమైన జాతరకు భక్తులు అశేషంగా తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బుధవారం కూడా అమ్మవారి దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆలయ పూజారి, గ్రామ పెద్దలు తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరను
# తక్షణమే తగ్గించాలి

**సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోసారి సామాన్య ప్రజలపై గ్యాస్ ధరలను ఏకంగా 50 రూపాయలకు పెంచడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, తక్షణమే పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోరి నాగరాజు మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో సతమతమవుతున్న సామాన్య ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ విధంగా భారాలపై భారాలు మోపుతూ సామాన్య ప్రజల నడ్డి విరచడం సరైనది కాదు అన్నారు. అసలు ఈ గ్యాస్ ధర పెంపు కేవలం కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకే అని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలను చేకూర్చడం కోసం సామాన్య ప్రజానీకంపై ఈ విధంగా భారాలను మోపడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్ డీజిల్ పై కూడా రెండు రూపాయలను పెంచుతూ ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్ల మెప్పు పొందేందుకు సామాన్య ప్రజలపై ఈ విధంగా భారాలు వేయటం సరైనది కాదని అన్నారు. మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎటువంటి భారాలు మోపకుండా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామంటూనే, మరోవైపు అదే సామాన్య ప్రజానీకంపై ఈ విధంగా భారాల మోపడం లోనే ఈ మోడీ ప్రభుత్వానికి దేశంలో ఉన్నటువంటి సామాన్య ప్రజల యొక్క సంక్షేమం పట్ల ఎంత మేరకు చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. ఒకవైపు సామాన్య ప్రజలకు ఉపాధి లేక ఆర్థికంగా చితికిపోతూ తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అలాంటి ప్రజానీకంపై గుదిబండ లాగా మరోసారి ఈ విధంగా గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి వారి పై మరింత భారం మోపడం ఎంత మేరకు సమంజసమని సిపిఎం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. ఇప్పటికైనా సామాన్య ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో సామాన్య ప్రజలపై బిజెపి ప్రభుత్వం మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను చేపడతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు.

## తాగునీరు, మురికి కాలువలు, వీధిలైట్ల సమస్యలపై కమిషనర్‌కు వినతి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం మూడవ వార్డు సంతోష్ నగర్ ఆర్డిటి కాలనీ నందు త్రాగునీటి విషయము మరియు మురికి కాలువలు వీధిలైట్లు సమస్యలపై పార్టీ దృష్టికి రావడంతో కాలనీ ప్రజల్ని కలుపుకొని గుంతకల్లు కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లడం జరిగిందని కానీ కమిషనర్ అందుబాటులో లేకపోవడం వలన మునిసిపల్ మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ నాయకులు తెలిపారు. అనంతరం నాయకులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, బీటీ పకీరప్ప కాలనీ వాసి దేవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో మూడో వార్డు సంతోష్ నగర్ చివరి భాగంలో ఉండే ఆర్డిటి కాలనీకి త్రాగునీలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు, రైల్వే వంతెన నుంచి వెళ్లడానికి రోడ్డు లేక వీధి దీపాలు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా వారికి అనారోగ్యం వస్తే చూపించుకోవడానికి కనీసం హెల్త్ సెంటర్ గానే లేదు చిన్నపిల్లలు చదువుకోవడానికి అంగనవాడి కేంద్రంగానే లేదు ఒకసారి వెనక్కి వెళ్లి చూస్తే రాజేంద్రనగర్ నగర్ రైల్వే బ్రిడ్జిలో గత 40 సంవత్సరాల క్రితం మూడు ఇంచుల మంచినీటి పైపు లైను వేశారని, ఈరోజు సంతోష్ నగర్ ద్వారకా నగర్ ఆర్డిటి కాలనీకి(ములకలపెంట) తోలు ఫ్యాక్టరీ వెనకాల బాగాన నాలుగు కాలనీలు ఏర్పడినాయి. త్రాగునీటికి చాలా ఇబ్బందికరంగా ఉందని, తోలు ఫ్యాక్టరీ మూతపడడంతో మూడు ఇంచుల పైప్ లైన్ వృధాగా పడి ఉంది పై నాలుగు కాలనీలకు ఈ పైప్లైన్ లింకు చేస్తే నీటి సమస్య తీరుతుంది. అదేవిధంగా వీధిలైట్లు రోడ్లు ఇరువైపులా వేయించాలి, కాలనీలో మురికి కాలువలు ఏర్పాటు చేయాలి, ఆర్డిటి కాలనీలో నిరుప యోగంగా ఉన్న సిమెంట్ వాటర్ ట్యాంకును ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలన్నారు. పలు సమస్యలపై మరోసారి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, కనీసం ఈసారైనా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో కాలనీ ప్రజలు అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖా కార్యదర్శులు నూర్ భాషా, దాసరి శ్రీనివాసులు, మధుబాబు, లంబానూరు, సంతోష్ నగర్ కాలనీవాసులు మద్దిలేటి లక్ష్మీదేవి., శ్రీనివాసులు, లక్ష్మన్న, రమేషు, గోవిందాసు, లక్ష్మీనారాయణ, కంబయ్య, రామన్న, కంబగిరి, నాగ రాజు నాగేంద్ర, రంగమ్మ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ, ఎమ్ఎల్‌పై సమగ్రమైన పుస్తకం రచించిన
# పి వి కె కె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న ధోరణులను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా అందించాలనే సంకల్పంతో పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , అనంతపురం లో అసోసియేట్ ప్రొఫెసర్ డా. నెట్టెకల్ల అంజు లతా రచించిన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అండ్ మెషిన్ లెర్నింగ్ రీసెంట్ ట్రెండ్స్ అండ్ అప్లికేషన్స్ అనే పుస్తకం ఇటీవలి కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చింది.

ఈ పుస్తకం ప్రారంభస్థాయిలో ఉన్నవారి నుంచీ ప్రావీణ్యంతో నేర్చుకోవాలనుకునే వారివరకు అందరికి ఉపయోగపడే విధంగా రచించబడింది. ఈ పుస్తకంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాలలో తాజా ధోరణులు, అన్వయాలు (అప్లికేషన్స్) వంటి అంశాలను స్పష్టంగా వివరించారు. విద్యార్థులు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు ఈ పుస్తకం ద్వారా విలువైన జ్ఞానాన్ని పొందగలుగుతారు.

డా. అంజు లతా పీహెచ్డీ తో పాటు పరిశ్రమ, అధ్యాపక రంగం, పరిశోధనలలో 18 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. అనేక అంతర్జాతీయ పత్రికల్లో పరిశోధన వ్యాసాలు ప్రచురించడంతో పాటు, ఒక పేటెంట్, పలు పుస్తక అధ్యాయాలు కూడా ఆమె ఖాతాలో ఉన్నాయి.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ప్రొఫెసర్ అంజు లతా సమర్పించిన పుస్తకం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందనే నమ్మకం ఉంది. ఇది విద్యారంగానికి ఒక గొప్ప కృషి అని పేర్కొన్నారు.

కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె, ఇలాంటి అంశాలపై పుస్తకాలు వెలువడటం విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడతాయన్నది స్పష్టమవుతుంది. ఇది మా కాలేజీకి గర్వకారణం అని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. దీప్తి జోర్దాన , ఏవో డా.మనోహర్ రెడ్డి తదితరులు అభినందించారు.

ఈ పుస్తకం అతి త్వరలోనే ఆన్లైన్, ఆఫ్లైన్ స్టోర్స్ ద్వారా అందుబాటులోకి రానుంది. సాంకేతికతలో ప్రగతి సాధించాలనుకునే ప్రతి విద్యార్థి ఈ పుస్తకం చదవాల్సిందేనని సూచించారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు
## డా.అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయుని చిత్రపటాన్ని బహూకరించినట్లు యువజన సంఘం గౌరవాధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి తెలిపారు. జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి గౌరవ అధ్యక్షులు తమ్మన్న మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, రిజిస్టర్, గృహ నిర్మాణ, ఉపాధి హామీ, ఐసిడిఎస్ కార్యాలయాలకు స్వయంగా వెళ్లి సంబంధిత అధికారులకు మహనీయులు అంబేద్కర్ చిత్రపటాన్ని ఉచితంగా అందజేశారు. బడుగు బలహీన అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రతి కార్యాలయంలో ఉండాలన్న సంకల్పంతో చిత్రపటాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం కార్యదర్శి ఎం రాజేష్, సభ్యులు బండారు మోహన్, సూర్యనారాయణ, బాలు, సునీల్, రాము,మణి, అజిత్, దీపు, కార్తీక్, తేజ, లక్ష్మీనారాయణ, హనుమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ)ను కలిసిన జయన్న



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ కె జయలక్ష్మి దంపతులతో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న కసాపురంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కసాపురం ఆంజనేయస్వామి దైవ దర్శనానికి వచ్చిన జిల్లా కన్వీనర్ (డి సి ఓ.)ను జయన్న ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదం ను అందచేశారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ మీ లాంటి వారు సమాజానికి చాలా అవసరం.మీ సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ (ఫోటో గ్రాఫర్), రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ అయ్యప్ప స్వామి
## దేవాలయంలో పడిపూజ మహోత్సవం

**అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేడు బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి వారికి పడిపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు తిమ్మాలాపురం నాగభూషణం మరియు కర్ణాటకము సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి మలదరణ వేసి ఈ నెల 16వ తేదీన విషు పూజకు పోయే స్వాములు తొమ్మిదవ తారీకు బుధవారం సాయంత్రం 6 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 18 మెట్లకు పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే వివిధ అభిషేకాలు పూజలు మంగళహారతులు నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమం 18 మెట్లు పడిపూజ తీర్థ ప్రసాదం శక్తి ప్రసాదం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తాదులందరూ పడిపూజ మహోత్సవంలో పాల్గొనాలని తెలిపారు.

## ఎస్ఐను అభినందించిన
## విశ్వహిందూ పరిషత్ సభ్యులు

**కనేకల్లు, మేనేజర్ న్యూస్ :** శ్రీ రామనవమి పండుగ శ్రీ రాములవారి శోభాయాత్రకు పోలీసు శాఖ నుండి సహాయ సహకారాలు బంధాబస్తు ఏర్పాటు చేసినందుకు కమిటీ సభ్యులు కనేకల్ సబ్ ఇన్స్పెక్టర్ నాగమధును విశ్వహిందూ పరిషత్తు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, తిప్పేస్వామి, మీసాల రవి తదితరులు పాల్గొన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థులపై వేధింపుల ఆపాలి

**ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో సంబంధం లేకుండా సెమిస్టర్ పరీక్షలకు అనుమతించాలి**
**జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య కి**
**వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో సంబంధం లేకుండా సెమిస్టర్ పరీక్షలకు అనుమతించాలి, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల వేధింపులను అరికట్టాలి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరిబాబు మాట్లాడుతూఅనంతపురం జిల్లా వ్యాప్తంగా జేఎన్టీయూ పరిధిలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల కోసం వేధింపులకు పాల్పడుతున్నాయి. ప్రధానంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు మారడం వల్ల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు అసెంబ్లీ వేదికగా గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన బకాయిలు, ఈ విద్యాసంవత్సరంలోని బకాయిలను పూర్తిగా కళాశాలల ఖాతాల్లోకి వేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ఏ ఒక్క విద్యార్థిని కూడా ఫీజుల కోసం ఇబ్బంది పెట్టవద్దని పరీక్షల విషయంలో కానీ, సర్టిఫికెట్లు ఇవ్వడంలో కానీ వేధింపులకు పాల్పడవద్దని ప్రకటించారు. అలా వెధింపులకు పాల్పడితే కళాశాలలో గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజుల బకాయిల కోసం విద్యార్థులను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. ప్రస్తుత పరీక్షల సమయంలో ఫీజుల బకాయిలు చెల్లిస్తే కానీ పరీక్ష ఫీజు కట్టించుకోవడానికి అనుమతించమని ఒకవేళ ఫీజు చెల్లించలేని వారిపై ఫైన్ వేస్తామని చెబుతూ హాల్ టికెట్లు ఇవ్వమని విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. దీంతో ఇంజనీరింగ్ విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలు రాయలేము ఎమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. జెఎన్టియు విసి, రిజిస్ట్రార్ తక్షణమే స్పందించి ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలతో సంబంధం లేకుండా సెమిస్టర్ పరీక్షలకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అందుకు అనుగుణంగా కళాశాలలకు సర్క్యులర్ ను జారీ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము.

లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను తల్లిదండ్రులను కలుపుకొని భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, ఎస్ఎఫ్ఐ నగరు ఉపాధ్యక్షుడు సోము,విజయ్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొడసలపల్లిలో ఘనంగా ఆంజనేయ స్వామి రథోత్సవం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని గొడసలపల్లి గ్రామంలో భక్తజన సందోహం నడుమ మంగళవారం వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక విశేషమైన పూజలు జరిగినట్లు గ్రామ పెద్దలు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## రుద్రాభిషేకం చేయించిన జనసేన నాయకులు విశ్వనాథ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు ప్రమాదానికి గురయ్యాడు. పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలని మంగళవారం జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ శివాలయంలో రుద్రాభిషేకం చేయించారు.

## 5% రాయితీతో 30లోపు ఆస్తి పన్ను చెల్లించండి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో నివాసమున్న భవన ఖాళీ స్థలం యజమానులు 2025-2026 ఆర్థిక సంవత్సరంనకు చెల్లించవలసిన ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలము పన్నుల ముందస్తు అనగా తేదీ 30-4-25 లోపు నగర పంచాయతీ కార్యాలయము నందు గాని మీకు సంబంధించిన సచివాలయం నందు గాని లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సిడిఎంఎ.ఏపీ.జిఓవి.ఐఎన్ ద్వారా ఆన్లైన్ నందు గాని ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించిన యెడల ఐదు శాతం రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్. 267 తేదీ 4-4-25 నా ఉత్తర్వులు నందు జారీ చేసి ఉన్నారని కమీషనర్ తెలిపారు. కావున ప్రజలు సౌకర్యార్థం మేరకు పెనుగొండ నగర పంచాయతీ కార్యాలయం నందు తేదీ 7-4-25 నుండి 30-4-25 తేదీ వరకు అదనపు కౌంటర్ ఏర్పాటు చేయడమైనది. ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంకాలం 5:30 గంటల వరకు కౌంటర్ అందుబాటులో ఉంటుందని తెలియజేయడమైనది. అన్ని సచివాలయాల నందు కూడా ఇంటి పన్నులు మరియు ఖాళీ స్థలము పన్నులు నీటి చార్జీ పన్నులు మరియు ట్రేడ్ లైసెన్స్ పన్నులు షాప్ రూములు అద్దె బకాయిలు అన్ని కట్టించుకోన బడునని కావున నగర పంచాయతీ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా



**పామిడి. మేజర్ న్యూస్** మండల పరిధిలోని నీలూరు తమ్మల్లపల్లి గ్రామాల మధ్య గల గంగమ్మ దేవాలయం సన్నిధిలో డంపు చేసి ఉన్న చౌక ధాన్యపు బియ్యం 35 క్వింటాళ్ల బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు తహసిల్దార్ శ్రీధర్ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం పట్టివేయడం జరిగినది. గుత్తి మండలం కదిరి నరసింహ. గుత్తి మండలం కదిరి కొండ గ్రామానికి చెందిన వన్నూరప్ప నిర్వహిస్తున్నట్లు పట్టుబడిన నరసింహ ద్వారా తెలిసినట్లు రెవెన్యూ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సుంకన్న వీఆర్వో సుదీర్ బాబు సి ఎస్ డిటి పాల్గొన్నారు. పట్టుబడిన బియ్యం, వ్యక్తిని పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు తెలిపారు.

## నవనీను అభినందించిన ఎంపీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**




అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామం లో రైతు భరోసా కేంద్రం వద్ద ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని పి ఎం కేంద్రీయ విద్యాలయలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి సుంకర నవని ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు అనంత అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా మొక్కను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్న చిన్నారి నవనీను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఆమెను వారి గురువులను అభినందించారు. ఏక్ పేడ్ మాకీ నామ్ లో భాగంగా ప్రజలంతా తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి సంరక్షించడం వల్ల గ్రీన్ అనంతపురం, ఆరోగ్య అనంతపురం ని నిర్మించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ , ఎస్కేయూ ఎంఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మురళీధర్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## శేష వాహనంపై ఊరేగిన శ్రీ రంగనాథుడు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు కోన రంగనాయకులు స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి వారు శేష వాహనంపై ఊరేగారు. అర్చకులు స్వామి వార్లను ప్రత్యేక పుష్పాలంకరణలో అలంకరించారు. వాహన సేవను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. శేష వాహనంపై ఊరేగుతున్న స్వామివారిని చూసి భక్తులు దర్శించుకుని మ్రొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాప్తాడు కు తరలి వెళ్లిన వైసిపి నాయకులు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి. రాప్తాడు మండలం లోని పాపిరెడ్డి పల్లి యందు మృతి చెందిన లింగయ్య కుటుంబానికి పరా మర్శించేందుకు వస్తున్నా సందర్భంగా. వైస్సార్సీపీ మండల కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి నివాసం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో మండ లం నుండి రాప్తాడు మండలం పాపిరెడ్డి పల్లికి అధినేతకు మద్దతుగా తరలి వెళ్లడం జరుగుతుం దని వైకాపా నాయ కులపై దాడులు, హత్యల నేపథ్యంలో బ్లాక్ డేగా పరిగణిస్తు న్నామని, లింగమయ్య మృతికి సంతాపం తెలుపుతు న్నామన్నారు. కార్యక్రమంలో. ప్రజా ప్రతినిధులు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ముస్లిం ఉలేమాల సమావేశం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** ముస్లిం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు వ్యవహారం పై నేడు ఉలేమాల, ముస్లింల సమావేశం స్థానిక వినాయక్ నగర్ లోని తౌహీద్ మసీదు లో నిర్వహించనున్నారు. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డి ఈ ఓ ప్రసాద్ బాబుని ఘనంగా సన్మానించిన ఏపీటీఎఫ్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్, అనేక ఉపాధ్యాయ సమస్యలు సమర్థవంతంగా సకాలంలో చొరవ చూపి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు పరిష్కరించడం అభినందనీయమని ఏపీటీఎఫ్ నాయకులు అన్నారు. మంగళవారం డీఈఓ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి. నర్సింహులు, ఉపాధ్యాయ సంపాదకులు నరేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, జిల్లా నాయకులు గురురాజు, రామ్మోహన్, ఖాజా, బాషా, శ్రీ వర్ధన్, చక్రిధర్, రాజశేఖర్, మూర్తి, శివ, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు అంత్యక్రియలలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన రైతు నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి మండలం రాచువారి పల్లి గ్రామానికి చెందిన రైతు నంబూరి ప్రసాద్ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ఆ గ్రామానికివెళ్లి ప్రసాద్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వీరాభిమాని మృతి తో తీవ్రంగా చలించిపోయిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఆ కుటుంబాన్ని పరామర్శించారు .మృతుడు ప్రసాద్ భౌతికాయానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న వయసులోనే ప్రసాద్ మృతి అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ తో పాటు పల్లె కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రసాద్ అంత్యక్రియలకు వందల మంది తరలివచ్చారు. అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఈ విషాద వార్తతో దుఃఖసాగరంలో మునిగిపోయారు.మృతుడు ప్రసాద్ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని తెలిపారు . గ్రామంలో చిన్న వయసులోనే అత్యంత మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ,అయన లేని లోటు తీర్చలేనిదన్నారు. దుఃఖ సాగరంలో ఉన్న ఆ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరుకున్నారు. ఈ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే, మాజీ మంత్రి ,పుట్టపర్తి మండల టిడిపి కన్వీనర్ విజయ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య ,స్థానిక సర్పంచ్ టిడిపి నాయకులు సుభాస్ జగదీష్ ,,టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా గల చౌక దుకాణాల ద్వారా పేదలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు సక్రమంగా సకాలంలో అందక కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసర సరుకులను సకాలంలో పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో కోరారు. చౌక దుకాణాల ద్వారా సరఫరా చేసే నిత్య వసర సరుకుల పంపిణీ ఎండియు ఆపరేటర్ల ద్వారా చేపట్టాలని గత వైకాపా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం లోనూ అదే విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. మండలంలో సుమారు 54 తోక దుకాణాలు ఉండగా కేవలం 11 మంది మాత్రమే ఎండీయూ ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నారని, తద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ ఆలస్యం అవుతోంది అన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో చౌక దుకాణాలు నిర్వహించిన డీలర్లు నిత్యవసర సరుకుల బఫర్ ను ఎక్కువగా ఉండడంతో చౌక దుకాణాల లోని కార్డు ల సంఖ్యకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ కాకపోవడం, స్థానిక స్టాక్ పాయింట్ నుండి తక్కువ తూకాలతో సరుకులు రావడం వలన కార్డుదారులందరికీ ప్రస్తుత డీలర్లు నిత్యావసర సరుకులు అందించ లేని పరిస్థితిలో ఉన్నారన్నారు. గత బఫర్ తో నిమిత్తం లేకుండా కార్డుల సంఖ్యకు సరిపడా సరుకులు చౌక దుకాణాలు అందించాలని,అలాగే ఆపరేటర్ల విధానాన్ని రద్దు చేసి డీలర్లు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పయ్య, చిన్నప్ప, రాధాకృష్ణ, శంకర, సీనా తదితరులు పాల్గొన్నారు.

## నేడు బుక్కపట్నంలో విద్యుత్ అంతరాయం




బుక్కపట్నం మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలంలో బుధవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ నారాయణస్వామి నాయక్ తెలియజేశారు బుక్కపట్నం బుచ్చయ్య గారి పల్లి జానకంపల్లి గ్రామాలలో ప్రధాన విద్యుత్ తీగల మరమ్మతులు కారణంగా అంతరాయం ఉంటుందని తెలియజేశారు కావున విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు అంతరాయాన్ని సహకరించాలని ఏఈ నారాయణస్వామి నాయక్ తెలిపారు

# మద్దతు ధర చట్టాన్ని అమలు చేసేంతవరకు ఉద్యమిస్తాం

**- కేంద్రం 90 శాతం వ్యవసాయ పథకాలపై సబ్సిడీ ఇవ్వాలి - రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్**





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** మద్దతు ధర చట్టాన్ని అమలు చేసేంతవరకు ఉద్యమించాలని, కేంద్రం 90 శాతం వ్యవసాయ పథకాలపై సబ్సిడీ ఇవ్వాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ పేర్కొన్నారు. అఖిల భారత కిసాన్ సభ 30 వ జాతీయ మహాసభలు ఏప్రిల్ 15, 16,17 తేదీల్లో తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో జరుగుతున్న సందర్భంగా మంగళవారం స్థానిక జడ్పీ హాల్లో ఉద్యాన పంటల పై రాష్ట్ర సదస్సును ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, అనంత జిల్లా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, సిపిఐ అనంత జిల్లా కార్యదర్శి సీ జాఫర్,సిపిఐ పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ కాటమయ్య, జిల్లా పండ్లతోట రైతు సంఘం అధ్యక్షులు అనంత రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే వి వి ప్రసాద్ మాట్లాడుతూ.... ఈమధ్య కాలంలో మార్కెట్ కమిటీలలో రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తున్నారు అన్నారు. మార్కెట్ కమిటీలలో రైతులకు గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు తమ పంటలను తీసుకుపోవడానికి సరైన రవాణా సౌకర్యాలు లేదన్నారు. దేశవ్యాప్తంగా 600 రకాల పండ్లను రైతులు ఇస్తున్నప్పటికీ 24 రకాల పండ్లకు మాత్రమే కేంద్రం మద్దతు ధరను ప్రకటించిందన్నారు. ఏ ఐ కె ఎస్ ఆధ్వర్యంలో 52 రకాల ఉద్యాన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని ధర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు. తమ సమస్యలపై ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి నారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నిర్మల నియోజకవర్గం కార్యదర్శి పి నారాయణస్వామి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, రైతు సంఘం కార్యవర్గ నిర్వాహక అధ్యక్షులు గోవిందు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి రామకృష్ణ, పి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి బండి రామకృష్ణ, జిల్లా కాలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు రామాంజనేయులు నీళ్లపాళ్ల రామకృష్ణ, రైతు సంఘం నాయకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో అవకతవకలపై విచారణ జరిపించాలి

### డ్వామా పిడికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డ్వామా శ్రీరామనవమి రోజున జిల్లాలో ఉపాధి హామీపనులపై విచారణ చేయాలని డ్వామా పిడి సలీం భాషకు బి కె ఎం యూ ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు పాల్పడం జరిగిందన్నారు. ఆదివారం , శ్రీరామనవమి పండగ రోజులను అదునుగా చూసుకొని జిల్లాలో 22 మండలాలలో 78గ్రామాలలో 457 పనులు 2757 మంది కూలీలు పనులు చేసినట్లు పాత పనులు వద్ద ఫోటోలు తీసి ఉపాధి హామీ పథకంలో ఉన్న నేషనల్ మొబైల్ మోనిటరింగ్ సిస్టం వెబ్ సెట్టులో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ వెబ్సైట్లోకి పోయి పలిశీలించగా ఒకే ఫోటోను కొన్నిపంచాయితీలలో 4,5 మస్టర్లలో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మీరు గమనించి సంబంధిత వెబ్సైట్లో చూడాలని, విషయంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా కొన్ని గ్రామాలలో సంఘం ద్వారా విచారించగా ఎక్కడ పనులు జరగలేదన్నారు . పాత పనుల వద్ద ఫోటోలు తీసి బోగస్ మాస్టర్లు వేయడం జరుగుతున్నది, అని మా దృష్టికి రావడం జరిగిందన్నారు. 22 మండలాలలో 91 పంచాయతీలలో అవినీతి అక్రమాలకు పాల్పడిన 91 మంది క్షేత్ర స్థాయి సిబ్బంది పైన విచారణ చేయించాలన్నారు. బోగస్ మాస్టర్లు వేసినటువంటి వారి పైన చర్యలు తీసుకొని ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు జరగకుండా ఉపాధి కూలీల పొట్ట కొట్టకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధికూలీలు పనులు చేసే చోట మౌళికవసతులైన మెడికల్ కిట్టు అందుబాటులో వుంచి ఎండ నుండి ఉ పశమనం పొందడానికి నీడ సౌకర్యం మరియు ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ద్వారా కోరడం జరిగిందన్నారు. ఏపీ కార్మిక వ్యవసాయ సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య గిరిజన సమాఖ్య నాయకులు వై. ల్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## సభ్యత్వ కార్డులు అందజేత



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సభ్యత్వ కార్డులను పుట్టపర్తి లోని పలు కాలనీలలో మంగళవారం ఐ టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో పంపిణీ పట్టణంలోని కుమ్మరపేట ,తారకరమనగర్ లో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు ఐటీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి జయప్రకాష్ ఇంటింటికి వెళ్లి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి జయప్రకాష్ సభ్యత్వ కార్డు వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ ,బ్రహ్మ కృష్ణ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారు మంగళవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి కుంకుమార్చన, గోపూజ, గంగపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమాధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాద వినియోగాలు అందించారు.





## ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : స్థానిక మండల వనరుల కేంద్రం నందు మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గజ్జల హరిప్రసాద్ రెడ్డి ని మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఎస్టీయూ సంఘంలో కొనసాగుతూ ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని కొనియాడారు. ఉపాధ్యాయులకు తలలో నాలుకగా ఉంటూ వారి మనసుల్లో సుస్థిరమైన స్థానం సంపాదించారని, వారి సేవలకు గుర్తుగా అరుదైన అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధ్యాయ లోకం కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ టి యు రాష్ట్ర సంఘం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ అవకాశాన్ని ఉపయో గించుకుని ఫ్యాప్టో సభ్య సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల సహకారంతో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అన్ని విధాల కృషి చేస్తానని, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేసి వాటి సాధనే ధ్యేయంగా అకుంఠిత దీక్షతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు అసోసియేట్ అధ్యక్షులు జవహర్, ఎస్ టి యు జిల్లా గౌరవాధ్యక్షులు రామంజులు యాదవ్, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, రమణా నాయక్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, వీర మహేశ్వర, మండల ఆర్థిక కార్యదర్శి ధనంజయ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మురళీ కృష్ణ, భోగాది రెడ్డి, వేమ ,జయ, ప్రతాప్, సాంబశివ రెడ్డి, జగన్, జగన్మోహన్ రెడ్డి, పర్వత రెడ్డి, పూర్ణానంద రెడ్డి, సులేమాన్, రామ్మోహన్, జ్యోతి , ఉషా రాణి, ఆయేషా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో రేషనలైజేషన్ ఆపాలి : ఏఐఎస్ఎఫ్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో వేషనైజేషన్ లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 430 జూనియర్ అధ్యాపక పోస్టులను వివిధ కళాశాలలో షూటింగ్ కన్వెన్షన్ చేయడం జరుగుతుంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల కళాశాల విద్య కుంటుపడుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేషం మహేంద్ర అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కదిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ ఇంగ్లీష్ వ్యాయామ అధ్యాపక పోస్టులు వేరే కళాశాలకు బదిలీ చేయడం జరిగిందని, దీంతో విద్యార్థుల విద్యాబోధన మీద ప్రభావం చూసి ప్రభుత్వ కళాశాలల అడ్మిషన్లు తగ్గే పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వ బాలికల బాలుర జూనియర్ కళాశాలలో కన్వెన్షన్ బదిలీ అయినటువంటి అధ్యాపక పోస్టులను యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫయాజ్, ఫారుక్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలోని ఫీల్డ్ స్టాఫ్‌కు ఎఫ్ఆర్ఎస్ మినహాయించాలి

### – మంత్రిని కోరిన ఏపీ హంస అసోసియేషన్ సభ్యులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఫీల్డ్ స్టాఫ్ కు ఎఫ్ ఆర్ ఎస్ నుంచి మినహాయింపు అందించాలని ఏపీ హంస అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏపీ హంస అసోసియేషన్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రిని వారు మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కలిసి అనేక సమస్యలపై ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఏపీ ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన ఏపీ హంస అసోసియేషన్కు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేకంగా రూమును కేటాయించాలని కోరారు. 143 జీవోను రద్దు చేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులను పూర్వపు స్థానాలకు పంపాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్–2 నామినిక్లేచర్ ను మార్చాలని కోరారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఉన్న సిబ్బంది కొరతను తీర్చాలన్నారు అదేవిధంగా పడకల సంఖ్యను పెంచాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలోని ఉద్యోగులకు సాధారణ బదిలీలను చేపట్టాలని కోరారు. ఉద్యోగంలో ఉన్న సిబ్బందికి పదోన్నతులు కనిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాముండేశ్వరి వేణుగోపాల్ ఎస్ఎండీ షఫీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ తోటలో అగ్నిప్రమాదం

### – రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుడ్డంపల్లి తండా సమీపంలో మంగళవారం ముదిగుబ్బ మాజీ ఎంపీపీ మాలతీ రామాంజనేయులు తోటలో సంభవించిన అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వందలాది చెట్లు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్పు పైపులు కాలి బూడిద కాగా, సుమారు రెండు లక్షల పైగా ఆస్తి నష్టం సంభవించింది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గుర్తు తెలియని వ్యక్తులు వేసవిలో ఎండు గడ్డికి నిప్పు పెట్టగా మంటలు చెలరేగి తోటలో వ్యాపించాయని, వాటిని గమనించి ఆర్పడానికి ప్రయత్నిం చడం జరిగిందన్నారు. సంఘటన సమాచారాన్ని కదిరి అగ్నిమాపక కేంద్రానికి తెలియజేయగా వారు మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు 100కు పైగా టెంకాయ చెట్లు, 60 చీనీ చెట్లు, పది నేరేడు చెట్టు, డ్రిప్పు పైపులు పరికరాలు, వ్యవసాయ పనిముట్లు ఖాళీ బూడిద అయ్యాయని తెలిపారు. ముదిగుబ్బలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి ఎంపీపీ మాలతీ రామాంజనేయులు అకస్మాత్తుగా చెలరేగిన మంటల కారణంగా తాము లక్షలాది రూపాయలు కోల్పోవడం జరిగిం దని, ఇదే పరిస్థితి ఇతరులకు రాకుండా ప్రభుత్వం తక్షణమే మండల కేంద్రంలో అజ్ఞాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ మాలతి రామాంజనేయులు ఈ సందర్భంగా కోరారు. మండల పరిధిలో సుమారు 100 గ్రామాలు ఉన్నాయి. వాటిలో అధిక భాగం కొండగుట్టల నడుమ మారుమూల గ్రామా లని, ఈ గ్రామాలలో ఏదేని అగ్నిప్రమాదం సంభవించిన సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ధర్మవరం, కదిరి పట్టణాల నుండి అగ్గిమాపక యంత్రాలు రావాల్సి ఉందన్నారు, అలాగే మారుమూల గ్రామాలు 80 కిలోమీటర్ల పైగా దూరములో ఉన్నా యని ఆయా గ్రామాల్లో ఏదైనా అగ్నిప్రమాదం సంభవించిన అగ్నిమాపక వాహనాలు చేరుకునే లోగా ప్రాణ ఆస్తి నష్టాలు పెద్ద ఎత్తున సంభవించే ప్రమాదం ఉందన్నారు. మండల ప్రజల ఆస్తి, ప్రాణ నష్టాల నివారణ కోసం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. అందుబాటులో అగ్నిమాపక కేంద్రం ఉన్న ప్రమాదవ స్థాయిని తగ్గించే అవకాశం ఉంద న్నారు. దశాబ్దాలుగా మండల కేంద్రంలో అజ్ఞాత కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలు నివారించడానికి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి తమకు జరిగిన అన్యాయం ఇతరులకు జరగకుండా చూడాలని ఆమె కోరారు.

# రుణం తీరుతుందనుకుంటే అదనపు భారం

### – దోస పంటకు గిట్టుబాటు లేక అప్పుల ఊబిలోకి – రైతు ఆవేదన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్ లో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితి కారణంగా సాగు చేసిన వేరుశనగ పంట అప్పులు మిగిల్చిందని, ఆర్థికంగా ఆదుకుంటుందని ఆలోచనతో లక్షలాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయ బోర్ల కింద సాగు చేసిన దోస పంట గిట్టుబాటు ధర లభించక తమపై అదనపు భారం మోపి తమను అప్పుల ఊబిలోకి నెట్టివేసిందని మండలం లో నాగుల గుబ్బల గ్రామానికి చెందిన రైతు సూర్య శేఖర్ రాజు వాపోయాడు. వర్షాధారంగా మెట్ట భూమిలో సాగు చేసిన వేరుశనగ పంట దెబ్బతినడంతో జీవనోపాధి కోల్పో యామని, పంట సాగు చేసిన అప్పులు తీర్చ డానికి, జీవనోపాధి పొందడానికి, ఆదాయం లభిస్తుందని ఆశతో సుమారు రూ. 6 లక్షలు అప్పు చేసి వ్యవసాయ బోరు కింద ఐదు ఎకరాలలో దోస పంట సాగు చేయడం జరిగింద న్నారు. దిగుబడి ఆశాజనకంగా రావడంతో ఆరుగాలం శ్రమించిన తమ శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుందని ఆశప డ్డామని, ప్రస్తుతం మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో సాగు వ్యయం సైతం లభించని పరిస్థితి నెలకొంది అన్నారు. రెండు నెలల క్రితం కిలో దోసకాయలు మార్కెట్లో 40 రూపాయలు ధర ఉండగా, నేడు కిలో ఆరు రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ధరలు తగ్గిపోయాయని ఆరు రూపాయలకు అదనంగా చెల్లించలేమని కొనుగోలుదారులు చెబుతున్నారన్నారు. పంట సాగు నిమిత్తం ఐదు ఎకరాలలో ఆరు లక్షల రూపాయల వ్యయం చేయగా ప్రస్తుత ధరల మేరకు సగం పెట్టుబడి సైతం లభించని పరిస్థితి నెలకొంది అన్నారు, పంట కోత కోయడానికి కూలీలకు, పంట తరలించడానికి రవాణా ఖర్చులు సైతం భయపడి పంటను వదిలివేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. సాగు పెట్టుబడి రాకపోగా కూలీలు, రవాణా ఖర్చులు సైతం లభించని స్థితి నెలకొంది అన్నారు. కూలీలు, రవాణా ఖర్చులు అదనపు భారంగా మారాయి అన్నారు. గత్యంతరం లేని స్థితిలో కొనుగోలుదారులు చెప్పిన ధరకే పంటను విక్రయించే పరిస్థితి నెలకొంది. గతంలో లక్షలాది రూపాయలు వ్యయం చేసి సాగుచేసిన టమోటా పంట సైతం తమను అప్పులపాలు చేసిందన్నారు. మార్కెట్ ధరలపై ఆధారపడి వాణిజ్య పంటలు సాగు చేస్తు న్న రైతులను ప్రభుత్వం సాయం అందించాలని, పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని, ధర లేని సమయంలో పంటను నిల్వ చేసుకోవడానికి శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలని సూర్య శేఖర రాజు కోరారు. వాణిజ్య పంటలు సాగు చేసి నిత్యం దెబ్బ తింటున్న రైతులను ప్రభుత్వం ఆర్థిక సహాయం ద్వారా ఆదుకోవాలని కోరారు.

# తోపుడుబండ్లతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సత్యసాయి బాబా గుడి ముందర తోపుడు బండ్ల మీద వ్యాపారం చేసుకునేవారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు, ప్రయాణికులకు , సేద తీర్చుకునేందుకు కూడా స్థలం లేకుండా ఇబ్బందులు కల్పిస్తున్నారని పలువురు సత్య సాయి భక్తులు, ప్రజలు వాపోయారు. సత్యసాయి గుడి ముందు భాగంలో ప్రయాణికులు వేచి ఉండేందుకు ఏర్పాటుచేసిన బండలు ముందు సైతం తోపుడుబండ్లలో వ్యాపారు లేవదీవులు చేస్తూ ప్రయాణికులకు కూర్చునేందుకు స్థలం కూడా లేకుండా తోపుడు బండ్లు టూ వీలర్స్ రోడ్డుకు అడ్డంగా నిలిపి ఉంటారని, ప్రయాణికులు బస్సు ఎక్కడానికి కూడా ఆటంకం జరుగుతుందనీ, సత్య సాయి బాబా భజన మందిరం చుట్టూ తోపుడు బండ్లు, వ్యాపారస్తులు అడ్డంగా నిలుపుకొని ఉంటారని, సుదూర ప్రాంతాల నుండి ఆసుపత్రికి వచ్చి, వెళ్లి ప్రయాణికులకు సైతం కూర్చోవడానికి స్థలం ఉండదని, భజన మందిరం చుట్టూ ప్రయాణికులు సేద తీర్చుకోవడానికి బండలు ఏర్పాటు చేసిన వాటి మీద కూర్చోవడానికి కూడా వీలుండదని , ఇదే విష యాన్ని పలువురు స్థాని కులు పలుమార్లు పోలీసులకు సమాచారం అందించిన ప్రయోజనం లేదని వారు తెలిపారు. అంతేకాక ఆసుపత్రి వద్ద బ్రాహ్మణపల్లి కూడలిలో ట్రాఫిక్కుకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారనీ కావున సమస్యను పరిశీలించి భక్తులకు ప్రయాణికులకు అంతరాయం కలగకుండా చూడాలని పలువురు సత్యసాయి భక్తులు, ప్రజలు కోరారు.

# సజావుగా సర్వసభ్య సమావేశం..

పామిడి. మేజర్ న్యూస్ పట్టణంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఎంపీడీవో తేజస్ఞ ఆధ్వర్యంన మండలాధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి నేతృత్వమున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాయితీతో మీ ఇంటిపై సోలార్ గ్రూప్ టాప్ నిర్మించుకొండి విద్యుత్ బిల్లు పై ఆధాపొందండని విద్యుత్ శాఖ మండల అధికారి మధుసూదన్ రావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకంలో భాగంగా దేశమంతటా విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఇంటిపైన సోలార్ రోఫ్ టాప్ నిర్మించుకోవాలని,దీనివల్ల ప్రతి ఏడాది కేటగిరి స్థాయిని బట్టి 30,60,78 వేల రూపాయలను లబ్ది పొందవచ్చు అని ఆయన తెలిపారు. దీనివల్ల విద్యుత్ అంతరాయము ఏర్పడదని, స్తంభాలు పడిపోవడం తీగలు తెగిపోవడం లాంటివి ఉండవన్నారు. మీవిద్యుత్ మీ ఆధీనంలోనే ఉంటుందన్నారు. గ్రామాలలో పట్టణాలలో సర్పంచులు వార్డుల సభ్యులు సచివాలయం సిబ్బంది పంచాయతీ శాఖ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లతోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులందరూ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. తదుపరి రామగిరి ఎంపీటీసీ రాజశేఖర్



మండల విద్యాశాఖ అధికారి జయ నాయకతో విద్యార్థులు కూర్చోవడానికి స్థలం లేదని నాడు నేడు కార్యక్రమం కింద ఏమి పనులు చేపించావని ఆ బిల్లులు ఏమైనట్లు అని నిలదీశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీధర్ మూర్తి కలుగజేసుకొని ఆరు ఏడు తరగతులకు స్థలం కేటాయిస్తామని ఆ స్థలంలో నూతన తరగతి గదులు నిర్మించుకోండి అన్నారు ఈ సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, మండల వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి,నామినేటెడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఈసెట్ 2025కు 33,454 దరఖాస్తులు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి తరపున జేఎన్టీయూ అనంతపురం నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్ 2025 పరీక్షకు అపరాధ రుసుము లేకుండా ఈనెల ఏడవ తేదీ నాటికి మొత్తం 33,454 దరఖాస్తులు అందినట్లు చైర్మన్ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, కన్వీనర్ ఆచార్య దుర్గాప్రసాద్ తెలిపారు. వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో ఈనెల 12వ తేదీ వరకు, రూ 2000 అపరాధ రుసుముతో ఈనెల 17వ తేదీ వరకు, 4000 అపరాధ రుసుముతో ఈనెల 24వ తేదీ వరకు, రూ పదివేల అపరాధ రుసుముతో ఈనెల 28వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

## ఘనంగా ఉట్ల తిరుణాల



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి నందు మూడు రోజుల నుంచి జరుగుతున్నటువంటి ప్రజాకవి యోగి వేమన బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉట్ల తిరుణాల తిరుణాల కార్యక్రమం కార్యనిర్వాహకులు నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉట్ల తిరుణాల కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సంవత్సరం ఉట్టిని మద్దివారిగొంది గ్రామానికి చెందిన యువకులు సొంతం చేసుకున్నారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలకు సమయంలో అగ్ని సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం తో మూడు రోజుల పాటు సాగిన బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసినట్లు కార్య నిర్వాహకులు తెలిపారు. కార్య నిర్వాహకులు తుంగ నంద వేమారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి, సిఐ నాగేంద్ర ,ఎస్సై వలీ భాష సిబ్బంది తోపాటుగా బందోబస్తు నిర్వహించారు.

## గ్యాస్ ధరల పెంపును ఉపసంహరించుకోవాల్సిందే

### – అనంతపురంలో సిపిఎం నాయకుల నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టవర్ క్లాక్ దగ్గర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, నగర కార్యదర్శి రామిరెడ్డి నాయకులు మాట్లాడుతూ సామాన్యులు వాడుకునే వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం రు. 50 రూపాయలు పెంచడం దారుణమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నా బిజెపి కేంద్ర ప్రభుత్వం పెంచడం దుర్మార్గమని తెలిపారు. ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యావసర మైన గ్యాస్ ధర పెంచడం ప్రజల నెత్తిన బండ వేయడమేనని తెలిపారు .కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా ఈ భారం పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి గ్యాస్ ధరలను తగ్గించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ ,ముత్తుజ , ఇర్ఫాన్ ,వలీ, జీవ , ఎన్టీఆర్ సీన, ఐద్వా నాయకులు చంద్రిక, అశ్విని, శంషాద్, రామాంజి,లెవీ, శంకర్, మోహన్,ఇస్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలను సకాలంలో పూర్తి చేయండి : ఎంపీడీవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను నిర్లక్ష్యం వహించకుండా పూర్తిచేయాలని ఎంపీడీవో దివాకర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం ఆయన తన చాంబర్లో అనంతపురం రూరల్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల్లో జరుగుతున్న సర్వేలపై ఉన్నతాధికారుల నుంచి రెగ్యులర్ గా వివరాలు అడుగుతున్నారని.. నిర్దేశిత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని ఆదేశిస్తున్నారని.. పంచాయతీల్లో కూడా.. పంచాయతీ కార్యదర్శులు కూడా ఉద్యోగులతో నిర్దేశిత సర్వేలను వేగంగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సర్వేలలో మండలంలోని పంచాయతీలను ముందంజలో నిలిపేందుకు కార్యదర్శులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి వెంకట్ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు హిదయతుల్లా, రవిచంద్ర, అశోక్ బాబు, మహమ్మద్ రఫీ, బాబా ఫక్రుద్దీన్, శ్రీధర్ రావు, తదితర సెక్రటరీలు పాల్గొన్నారు.

## తల్లికి,చెల్లికి న్యాయం చేయలేని నువ్వు..

## టిడిపి గురించి మాట్లాడతావా?

### –టీడీపీ నేత రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:



కన్నతల్లికి, ఆ రక్తం పంచుకొని పుట్టిన చెల్లికి న్యాయం చేయలేని నువ్వు టిడిపి పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా నీకు లేదు.రాప్తాడు మండలం పాపిరెడ్డి పల్లి మృతుడు లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించే కొచ్చి వచ్చిన వైయస్ జగన్ రెడ్డి ప్రశాంతమైన పల్లెల్లో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సబాబు కాదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాట్టప్ప గారి రామలింగారెడ్డి పేర్కొన్నారు. స్వయాన మీ చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్య కేసు ను అధికారంలో ఉన్నప్పటికీ ఏం చేశావు నిందితులకు వత్తాసు పలుకుతూ, తోబుట్టువు సునీతకు అన్యాయం చేస్తూ నువ్వు నైతిక విలువల గురించి మాట్లాడతావు. నువ్వు ఒక ముఖ్యమంత్రిగా చేసి కూడా నీ చెల్లెల్లు పోలీసులు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారంటే నువ్వు ఎంతటికి దిగజారి పోయావు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణను ఫ్యాక్షన్ ఘర్షణగా చిత్రీకరించెందుకే ఆయన పర్యటన జరిగిందన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు పచ్చని ప్రశాంతమైన పల్లెల్లో చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించేలా వ్యాఖ్యలు చేశాడని ఆయన మండిపడ్డారు. ఆయన పర్యటన ఎంతసేపు సెల్ఫీలు, కేరింతల మధ్య జరిగిందన్నారు. ఓ కుటుంబ పెద్దను కోల్పోతే ఈ విధంగా కూడా పరామర్శించవచ్చు ఈరోజు నిరూపించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. అదేవిధంగా గత రెండు రోజుల నుండి పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండి వారు వ్యవహరిస్తే, వారిని కూడా నోటీకి వచ్చిన విధంగా మాట్లాడడం సబబు కాదని ఆయన గుర్తు చేశారు.

## కథనాలు వస్తుంటే సమీక్షించుకోరా...

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారుల తీరుపై మంత్రి సత్య కుమార్ ధ్వజం

### మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల పడుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు వార్తా కథనాలతో అప్రమత్తం చేస్తున్న ఉన్నతాధికారులు సమీక్షించుకోరా అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, మదర్ మిల్క్ బ్యాంక్, ధన్వంతరి హాల్ ను ఆయన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్క స్వచ్ఛంద సంస్థ పరిశ్రమల అధినేతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ప్రభుత్వం రోగుల మెరుగైన వైద్య సేవల కోసం ఎంతో కృషి చేస్తుందని తెలియజేశారు. కర్నూలు తర్వాత అత్యధికంగా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్న అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యుల పనితీరు భేష్ అని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎం ఈ డాక్టర్ రఘునందన్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, వైద్యులు వైద్యాధికారులు పాల్గొన్నారు.